




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 93 | కర్నూలు | ఆదివారం 27 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



## మీ సమస్యలను తెలుసుకునేందుకు నేరుగా వచ్చా..

శ్రీకాకుళం, ఏప్రిల్ 26(శ్రీచక్ర) : జిల్లా పర్యటనలో భాగంగా 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు (శనివారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక అని అన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని.. కొందరు జాలర్ల ఆదాయం కూడా కాజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గత ఎన్నికల్లో వెనకబడిన వర్గాలన్నీ కూటమికి అండగా నిలిచాయని.. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామని సీఎం వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ.. నేరుగా మీ దగ్గరికే వచ్చాం.. మీ సమస్యలు తెలుసుకున్నాం. మీ కష్టాలు తెలుసుకుని నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు. అన్ని మత్స్యకార గ్రామాలను బాగుచేస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని.. ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరిచాలన్నారు. గతంలో నేతలు వస్తే చెట్లు నరికేయడం.. పరదాలు కట్టడం జరిగేవని విమర్శించారు.గతంలో ఉద్దానం ప్రాంతానికి ఎర్రన్నాయుడు నీళ్లు సాధించారని గుర్తుచేశారు. ఇప్పుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికాబోతోందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రావాలన్నారు. 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని..ఏడాదిలోగా షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో ఏపీ నుంచే 29% అని చెప్పుకొచ్చారు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశామని..అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.'మా కంటే చిన్న వయస్సులో ఉన్నవారిలా చంద్రబాబు అహర్నిశలు



పనిచేస్తున్నారు. వేట నిషేధ భృతి పెంచుతానని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు. జీవో 217 కూడా రద్దు చేసి మత్స్యకారుల హక్కులు కాపాడారు. వెనుకబడిన జిల్లా అంటూ విని విని విని బాధపడుతూ వచ్చా .. శ్రీకాకుళం సెట్ ఇవ్వాలంటే.. మన మైండ్ సెట్ మారాలి. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఒక్క పోర్ట్ లేకపోయింది. పోర్ట్‌తో పాటు ఎయిర్ పోర్ట్ కూడా నిర్మిస్తాం. కేంద్రంతో మాట్లాడి జెట్టీలు, హార్బర్‌లు నిర్మిస్తాం. ఏం తక్కువ మన జిల్లాకు. అన్ని వనరులు ఉన్నాయి. యువత ఉపయోగించుకోవాలి.. సహకారం అందిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు.కాగా.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిచనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం అందించనున్నారు.ఈ పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరనుంది.

## భారత్ సమ్మిట్‌లో రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భారత్ సమ్మిట్ 2025 నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళు వేశారు' అంటూ మండిపడ్డారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల, ఏప్రిల్ 26(శ్రీచక్ర) :–గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంలో నిర్దేశించిన అంశాలను పకడ్బందీగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నిషేదిత చట్టంలోని నిబంధనల మేరకు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా లేదా ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం ఫ్లెక్సీల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్త స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా జిల్లా కమిటీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి 5 సంవత్సరాలకు రెన్యూవల్ నిమిత్తం నెల రోజుల ముందే అప్లై చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెన్యువల్ కు వచ్చే స్కానింగ్ కేంద్రాలు హైపవర్ మిషన్ వాడాలని లేనిపక్షంలో రెన్యువల్ నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై స్త్రీ శిశు సంక్షేమం, మహిళా సంఘాలు, పోలీస్ వారి సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో లింగానిర్ధారణ పరీక్షలు జరగకుండా పోలీసు అధికారులతో వైద్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎన్టీఆర్



వైద్య సేవ క్రింద ప్రజలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించకుండా నగదు వసూలు చేసినట్లు 8 ఆసుపత్రుల్లో 33 ఫిర్యాదులు నమోదు అయ్యాయని వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీ కోసం డిఓ లేఖను సిద్ధం చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. చట్ట వ్యతిరేకంగా పరీక్షలు చేసిన వైద్యలుకు మొదటి సారి తప్పుకు 10 వేలు జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష, రెండవ సారి తప్పు చేస్తే 50వేలు, 5 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందన్నారు. మూడవ సారి అదే తప్పు చేస్తే వైద్యుల పేర్లు కౌన్సిల్ నుండి పేరు తొలగించడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహించే వారికీ 3 సంవత్సరాల జైలు మరియు 50 వేలు జరిమానా, రెండవ 5 సంవత్సరాలు జైలు మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుననే అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## భారత్– పాకిస్థాన్ యుద్ధం లైవ్ కవరేజ్ బ్యాన్:

### కేంద్రం సంచలన నిర్ణయం

పహల్గాం ఉగ్రదాడితో ఇప్పుడు పాకిస్థాన్– భారత్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. దేశవ్యాప్తంగా ప్రజలు ప్రతీకార జ్వాలతో రగిలిపోతున్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ను దెబ్బకు దెబ్బ తీయాలన్న కసితో భారత ప్రభుత్వం ఉంది. సరిహద్దుల్లో పరిస్థితి నివురు గప్పిన నిప్పులా ఉంది. యుద్ధం ఏ క్షణమైనా మొదలయ్యే అవకాశం ఉన్నట్లు నిఘా వర్గాలు వెల్లడిస్తున్నాయి. భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టంగా మారింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. యుద్ధం లైవ్ కవరేజ్ బ్యాన్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని న్యూస్ ఛానెల్స్, సోషల్ మీడియా ఛానెల్స్ ఇతర మీడియా సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు



పేర్కొంది. "పాకిస్థాన్‌కు చుక్కలే.. రంగంలోకి రాఫెల్–ఓ యుద్ధ విమానాలు!" " దేశ మిలిటరీ కార్యకలాపాలకు సంబంధించిన కవరేజ్ ను నిలిపేయాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ భద్రత దృష్ట్యా.. అన్ని మీడియా ప్లాట్ ఫార్మ్ లు, వార్తా సంస్థలు, సోషల్ మీడియా సంస్థలు జాతీయ భద్రతకు సంబంధించిన సున్నితమైన వివరాలను రక్షించాల్సిన అవసరం ఉంది" అని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో రెండు పేజీల లేఖను పోస్ట్ చేసింది.కార్గిల్ యుద్ధం, 26/11 ముంబై ఉగ్ర దాడులు, కాందహార్ హైజాక్ విషయంలో లైవ్ కవరేజీ కారణంగా కొన్ని వ్యూహాత్మక, దౌత్య పరమైన విషయాల్లో వెనక్కు తగ్గాల్సి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది.

## ఏనుగుల దాడిలో వ్యక్తి మృతి.. పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

తిరుపతి(శ్రీచక్ర) : తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం దాసరిగూడెం గ్రామా నికి చెందిన 72 ఏళ్ల ఆర్.సిద్ధయ్య అనే వ్యక్తి ఏనుగుల దాడిలో దుర్మరణం చెందాడు. సిద్దయ్య మృతికి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. కుటుంబ పెద్దను పోగొట్టుకున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల రూపాయల పరిహారం ఇస్తున్నట్టు ప్రకటించారు. ఏనుగుల సంచారాన్ని, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు వన్యప్రాణుల నుంచి ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్



కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారుడాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అవిడి గ్రామం వద్ద ఈ రోజు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో తొమ్మిదిమంది మహిళ ఉపాధి హామీ శ్రామికులు గాయాల పాలైన ఘటన తెలిసి ఆవేదన చెందానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తక్షణమే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి చికిత్స అందించడంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతలను ఒక అధికారికి అప్పగించాలని అన్నారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బిగ్‌బాస్‌ను జైలుకు పంపాలి

అమరావతి:(శ్రీచక్ర) మద్యం కుంభకోణంలో అసలు బిగ్ బాస్‌ను జైలుకు పంపాలని మాజీమంత్రి,తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బిగ్ బాస్ దురాశ వల్ల నాసిరకం మద్యం తాగి ఎందరో పేదలు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. మద్యం కుంభకోణం విషయంలో వెంటనే కేంద్రం జోక్యం చేసుకుని సీబీఐ, ఈడీని రంగంలోకి దింపాలని అన్నారు. ఇవాళ(శనివారం) నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. మద్యపానం నిషేధ హామీతో అధికారంలోకి వచ్చి, మద్యంతో పేదల ప్రాణాలు తీయటం క్షమించరాని నేరమని అన్నారు. జగన్ జమానాలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో ఇప్పటి వరకూ రూ.3200కోట్లు మాత్రమే సీఐడీ వెలికితీసిందని, అనధికార లావాదేవీలు ఇంకా పెద్దమొత్తంలో జరిగాయని ఆరోపణలు చేశారు.సీఐడీ మద్యం కుంభకోణం దర్యాప్తులో మరింత లోతుగా వెళ్లాలని అన్నారు. డిపోలకు పోకుండా అనధికారికంగా బయటకు వెళ్లిన మద్యం కుంభకోణం రూ.10వేల కోట్లకు పైమాటే ఉంటుందని చెప్పారు. సీఐడీ దర్యాప్తులో ఒక్కో సమాచారం బయటకు వస్తుంటే ఈడీ ఇంకా ఎందుకు జోక్యం చేసుకోవట్లేదని ప్రశ్నించారు. జగన్ జమానాలో జరిగిన లిక్కర్ స్కామ్ ఓ అంతర్జాతీయ కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు. రూ.1.35లక్షల కోట్లు నగదు రూపంలో బదిలీ చేసి డిజిటల్ ఆంధ్రాని కాస్తా క్యాషాంధ్రగా మార్చారని విమర్శించారు. జగన్ హయాంలో



అడిగిన లంచాలు ఇవ్వలేక నాటి వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మెక్ డోవెల్స్ కంపెనీని మూసేసుకున్నారని అన్నారు.మనుషుల ప్రాణాలు తీసే రసాయనాలు జగన్ హయాంలో జరిగిన మద్యం సరఫరాలో ఉన్నాయని అత్యున్నత ల్యాబ్‌లు నిర్ధారించాయని చెప్పుకొచ్చారు. నాసిరకం మద్యంతో ఎందరో పేదల ప్రాణాలు పోయాయని, దీనికి బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. నాసిరకం మద్యంతో ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువశాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారని చెప్పారు. రూ.100 కోట్ల మద్యం కుంభకోణానికే అరవింద్ కేజ్రీవాల్ అరెస్టైతే... జగన్ హయాంలో జరిగింది రూ.10వేల కోట్ల పై బడిన కుంభకోణం జరిగిందని ఆరోపించారు.

# సంపాదకీయం

## ఇంకా ఆ పీడకలే....

జమ్ము కశ్మీర్ లో ప్రసిద్ధ పర్యటక ప్రాంతమైన పహల్గాంలో జరిగిన తీవ్రవాదుల దాడిలో 26 మంది పర్యటకులు చనిపోవడంతో ఆ ప్రాంతంలో భయాందోళనలు పెరిగాయి.జమ్ము కశ్మీర్ నుంచి తిరుగు పయనమైన పర్యటకుల సంఖ్య పెరిగిపోయింది. పర్యటకులను శ్రీనగర్ విమానాశ్రయానికి చేర్చే టాక్సీలు బారులు తీరుతున్నాయి. హైవేలపై కూడా తిరుగు ప్రయాణికులను తీసుకువెళ్లే వాహనాల సంఖ్య పెరుగుతోంది."మాకు భయంగా ఉంది. టెర్రరిస్టులు ఎక్కడ ఉన్నారో, తర్వాత ఏం జరుగుతుందో తెలియదు" అని గౌతమ్ అనే టూరిస్ట్ చెప్పారు. జమ్ము కశ్మీర్‌లో పర్యటించేందుకు ఆయన బోలెడు ప్రణాళికలతో వచ్చారు. కానీ ఇప్పుడాయన ఇంటికి తిరిగి వెళ్లిపోయే హడావుడిలో ఉన్నారు.జమ్ము కశ్మీర్ దశాబ్దాలుగా హింసకు కేంద్రంగా ఉన్నప్పటికీ, పర్యటకుల మీద దాడులు జరగడం చాలా అరుదు."ఇటీవలి సంవత్సరాలలో సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడుల్లో ఇది చాలా పెద్దది'' అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు.1947లో బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఈ రెండు దేశాలు ముస్లింలు మెజార్టీగా ఉన్న కశ్మీర్ కోసం రెండు యుద్ధాలు చేశాయి. 1980, 90లలో భారతదేశ పాలనకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో చెలరేగిన అసంతృప్తి తిరుగుబాటుకు దారి తీసింది. దీనికి పాకిస్తాన్ నిధులు అందిస్తోందని భారతదేశం ఆరోపిస్తోంది. ఈ సంఘర్షణలో వేల మంది చనిపోయారు.అయితే ఇటీవలి సంవత్సరాలలో హింస తగ్గిందని ప్రభుత్వం చెబుతోంది.2004- 2014 మధ్య 7217 టెర్రరిస్ట్ సంఘటనలు జరిగాయని, అయితే 2014 నుంచి 2024 మధ్య వాటి సంఖ్య 2242కి తగ్గింది" అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో చెప్పారు.సంప్రదాయంగా ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు అతి పెద్ద చోదకశక్తిగా ఉన్న పర్యటకం, ఇటీవల బాగా పుంజుకుంది.2023లో జమ్ము కశ్మీర్‌ను 2 కోట్ల మంది పర్యటకులు సందర్శించారని భారత పర్యటక శాఖ తెలిపింది. కోవిడ్‌కు ముందున్న సంఖ్యతో పోలిస్తే ఇది 20శాతం ఎక్కువ.అయితే పహల్గాం దాడి తర్వాత ఈ పరిస్థితికి ముప్పులా కనిపిస్తోంది.''అంతా అయిపోయింది. నాకు కన్నీళ్లు వస్తున్నాయి" అని పహల్గాంలో శాలువాలు అమ్ముకునే షకీల్ అహ్మద్ చెప్పారు."మా జీవితం అంతా పర్యటకుల మీద ఆధారపడి ఉంది. నేను బ్యాంకు నుంచి అప్పు తీసుకుని ఈ వ్యాపారం చేస్తున్నాను. ఇప్పుడు నా వస్తువులను కొనుక్కోవడానికి ఎవరూ లేరు'' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."పాశవికమైన, క్రూరమైన దాడి. ఇది కశ్మీర్‌కు, ఈ ప్రాంత పర్యటక పరిశ్రమకు చెడ్డవార్త " అని స్థానిక హోటల్ వ్యాపారి జావెద్ అహ్మద్ చెప్పారు.అహ్మద్ హోటల్‌లో రూములు జూన్ వరకు బుక్ అయ్యాయి. అయితే ఇప్పుడీ సంఘటన కారణంగా పర్యటకులు రావడం ఆగిపోయినా, బుకింగ్స్ రద్దు చేసుకున్నా, తన వ్యాపారం దెబ్బ తింటుందని ఆయన ఆందోళన చెందుతున్నారు.జమ్ము కశ్మీర్‌లో పర్యటక రంగానికి ఇది కీలకమైన సీజన్. వేసవి ఎండల నుంచి ఉపశమనం కలిగించే స్వర్గధామంలా ఈ ప్రాంతాన్ని పరిగణిస్తుంటారు. పాఠశాలలకు వేసవి సెలవుల కారణంగా దేశం నలుమూలల నుంచి కుటుంబసమేతంగా ఇక్కడకు వస్తుంటారు.అయితే ఈ సెలవుల సీజన్ భిన్నంగా ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే కశ్మీర్ లోయ ఇప్పుడు భద్రతా చట్రంలో చిక్కుకుపోయింది.ప్రస్తుతం శ్రీనగర్‌లోని పర్యటకులలో భయం ఏర్పడిందని, త్వరలో వెళ్లాలనుకుంటున్న వారిలో ఆగ్రహం, భయం ఉన్నాయని ముంబయి కేంద్రంగా గ్రూప్ టూర్స్‌ను నిర్వహించే అభిషేక్ హాలిడేస్ సంస్థ అధిపతి అభిషేక్ సంసారే చెప్పారు.బుకింగ్‌లను రద్దు చేయాలని అనేకమంది ఫోన్లు చేస్తున్నారు" అని ఆయన చెప్పారు.ఈ దాడిని ప్రపంచ దేశాల నాయకులు ఖండించారు. దాడికి పాల్పడిన వారిని శిక్షిస్తామని ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్‌షా చెప్పారు.బాధితులకు న్యాయం జరగాలని కోరుతూ కశ్మీరీలు నిరసన ప్రదర్శనలు చేశారు.పహల్గాం లైన్ ఆఫ్ కంట్రోల్ నుంచి 200 కిలోమీటర్ల దూరంలో ఉంది.కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి తొలగించిన తర్వాత ఈ ప్రాంతంలో పర్యటక రంగానికి ఊపు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. 2023లో జీ ట్వంటీ టూరిజం వర్క్‌షాప్ గ్రూప్ సమావేశానికి శ్రీనగర్ ఆతిథ్యమిచ్చింది. ఈ సమావేశానికి అనేక మంది విదేశీ అతిథులు హాజరయ్యారు.ప్రత్యేక ప్రతిపత్తి తొలగించిన తర్వాత తొలిసారి 2024లో శ్రీనగర్‌లో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్థానికంగా వ్యవసాయ, పర్యటక రంగాల అభివృద్ధికి 6,400 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రకటించారు."అభివృద్ధిలో జమ్మూ కశ్మీర్ కొత్త ఎత్తుల్ని తాకుతోంది. ఎందుకంటే అది ఇప్పుడు స్వేచ్ఛా వాయువుల్ని పీలుస్తోంది. ఈ ప్రాంత అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న ఆర్టికల్ 370 తొలగించిన తర్వాత స్వేచ్ఛ వచ్చింది" అని ప్రధాని మోదీ అన్నారు.ఆర్టికల్ 370 తొలగించిన తొలినాళ్లలో, పరిస్థితులు ఇంకా చక్కబడకముందే పర్యటకుల సంఖ్య పెరుగుతోందని కొందరు ఆందోళన చెందారు."పర్యటకం అంటే సాధారణ స్థితి కాదు. ఇది ఆర్థిక కార్యకలాపాలకు సూచిక.

# కర్నూలు ఆర్టిసి డిపో మేనేజర్ ఇంట్లో చోరీ కేసును ఛేధించిన కర్నూలు త్రీ టౌన్ పోలీసులు

**యూ ట్యూబ్ లలో చూసి తాళం వేసిన ఇళ్ళల్లో దొంగతనం చేసే నిందితులు**

**27 తులాల బంగారం ఆభరణాలు మరియు 35 తులాల వెండి ఆభరణములు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**దొంగతనంకు వినియోగించిన రంపము , ఇనుప రాడ్డు, 2 మోటారు సైకిళ్ళు స్వాధీనం**




కర్నూలు, ఏప్రిల్ 26 (శ్రీచక్ర): ఇళ్ళకు తాళం వేసి ఊళ్ళకు వెళ్ళేటప్పుడు స్థానిక పోలీసు స్టేషన్ లలో సమాచారం అందించాలని, ఎల్ చ్ ఎం ఎస్ యాప్ వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. 13 తేదిన కర్నూలు మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని సాయివైభవ్ నగర్ లో నివశిస్తున్న ఆర్టిసి డిపో - 1 మేనేజర్ సర్ధార్ హుస్సేన్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో కర్నూలు పోలీసులు దొంగలను పట్టుకొని దొంగలించబడిన సొత్తు మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఆర్టీసి డిపో -1 మేనేజర్ సర్ధార్ హుస్సేన్ తన కుటుంబ సభ్యులతో కలిసి హైదారాబాద్ కు ఒక ఫంక్షన్ నిమిత్తం వెళ్ళిన సంధర్భం చూసుకొని షేక్షావలి (స్పైస్ డాభా లో పని చేసే యువకుడు), తనతో పాటు చట్టం తో విభేదించిన 5 మంది బాలురును జత చేసుకుని ఎలాగైనా దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో యూట్యూబ్ లో వీడియోలు చూసి తాళంను విరగగొట్టుటకు వీలుగా ఒక నూనె ను, ఒక రంపమును, ఇనుపరాడ్డు ను సిద్ధం చేసుకుని 2 మోటారు సైకిళ్ళ మీద సాయి వైభవ్ నగర్ కు రాత్రి 1 గంటకు చేరుకున్నారు. చుట్టు ప్రక్కల ఎవరు గమనించడం లేదని తెలుసుకుని ప్రధాన ద్వారంలోని తాళం ను నూనె పోసి మరి శబ్ధం రాకుండా విరగొట్టి ఇంట్లో కి ప్రవేశించి 20 లక్షల విలువైన సుమారు 27 తులాల బంగారం ఆభరణాలు మరియు 35 తులాల వెండి ఆభరణములు దొంగలించి మోటార్ సైకిళ్ళ పై పారి పోయి, దొంగలించిన సోత్తులను భాగాలు వేసుకుని పంచుకున్నారు. మరుసటి దినం దొంగతనం జరిగిన విషయం తెలుసుకుని డిపో మేనేజర్ గారు 13.04.2025 తేదిన ఫిర్యాదు మేరకు కర్నూలు త్రీ టౌన్ పియస్ క్రైమ్ నెంబర్ 147/2025 క్రింద కేసు నమోదు చేశారు. సాంకేతిక ఉపకరణాల సహాయంతో దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ సబ్ డివిజన్ పోలీసులు ఈ కేసు ను ఛేధించేందుకు పోలీసు బృందాలు ఏర్పడి సవాలుగా తీసుకుని కేసును త్వరితగతిన నేర పరిశోధన చేపట్టారు. పూర్తి సమాచారం మేరకు కర్నూలుకు చెందిన షేక్షావళి మరియు అతనితో పాటు 5 గురు బాలురను25.04.2025 వ తేదీన నంద్యాల చెక్ పోస్టు దగ్గర ఉన్న కేంద్రీయ విద్యాలయం దగ్గర అదుపులోకి తీసుకుని వారిని సోదా చేయగా వారి వద్ద నుండి దొంగతనం చేసిన సొత్తు ను పూర్తి గా స్వాధీనం చేసుకోవడం జరిగింది. వారి వద్ద నుండి దొంగతనానికి వాడిన రంపం, రాడ్డు, 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో వారి గురించి పరిశీలించగా ఇద్దరు బాలురు ఇంతకు ముందే 2 దొంగతనాలలో పాల్గొన్నట్టుగా తెలిసింది. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టడం జరిగింది. పై బాలురు అందరూ పాఠశాలలకు వెళ్ళకుండా డ్రాప్ అవుట్ అయి మెకానిక్ షెడ్లలలోనూ అల్లరి , చిల్లరగా తిరుగుతూ, జల్సాలకు అలవాటు పడినట్లు గుర్తించడం జరిగింది. పై వారిని సంబంధిత న్యాయస్థానాల ముందు హాజరు పెట్టడం జరుగుతుంది. రికవరీ చేసిన సొమ్మును డిపో మేనేజర్ గారికి అందజేయడం జరుగుతుంది. ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు చేసి , బాగా ప్రతిభ కనబరిచిన కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ పియస్ సిఐ శేషయ్య, కర్నూలు ఒన్ టౌన్ అడిషనల్ సిఐ నాగ శేఖర్ , హెడ్ కానిస్టేబుల్స్ చెంచన్న, సుంకన్న, రంగారావు, కానిస్టేబుల్స్ నాగరాజు, కిశోర్, నాగేశ్వరరావు, చంద్రబాబు నాయుడు, నాగరాజు, తిరుమలేష్, పరశురాముడు, వీర బాబు లకు కర్నూలు జిల్లా ఎస్పీ రివార్డులు అందజేశారు.×జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీవిజ్ఞప్తిఇళ్ళకు తాళం వేసి ఊళ్ళకు వెళ్ళేటప్పుడు స్థానిక పోలీసు స్టేషన్ లలో సమాచారం అందించాలన్నారు. ఎల్హ్చ్ యాప్ వినియోగించాలన్నారు. ఇళ్ళ చుట్టూ ముందు రోడ్డు బాగా కనపడేవిధంగా సిసి కెమెరాలు అమర్చుకునేవిధంగా చేయాలన్నారు. కాలనీలలో కొత్త వ్యక్తులు, అనుమానితులు సంచరిస్తున్నట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా ఉన్నారు

# ప్రాపర్టీ కేసులలో రికవరీలు బాగా చేయాలి

**గస్తీలు , తనిఖీలు పెంచాలి. నిఘా పటిష్టం చేయాలి**

**దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలి**

**పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**






కర్నూలు, ఏప్రిల్ 26(శ్రీచక్ర): సబ్ డివిజన్ల వారీగా క్రైమ్ పార్టీ పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని, రికవరీ పర్సంటేజీలు బాగా పెంచాలని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఈ సంధర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ,ఆదోని,ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగాఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించిఆరాతీశారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసులపెండింగ్‌కుగలకారణాలనుఅడిగి తెలుసుకు న్నారు.పలు సలహాలు, సూచనలు చేశారు. నేర నియంత్రణకు బాగా కృషి చేయాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థులను పట్టుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవింగ్ వలన ఎక్కడ అయినా రోడ్డు ప్రమాదాలు జరిగితే తీవ్రంగా పరిగణిస్తామన్నారుప్రతి రోజూ డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మెజిస్ట్రేట్ లను కలిసి కేసుల పరిష్కారాలకు చర్యలు తీసుకోవాలన్నారు.విఐపిల పర్యటనలున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు ,లాడ్జిలు , పంచలింగాల చెక్ పోస్టులు, మంత్రాలయం వంటి దేవస్థానాలు,దర్గాలు,మాల్స్‌లలోఈరోజుసాయంత్రం4 గంటల నుండి 6 వరకు తనిఖీలు చేపట్టాలన్నారు. డయల్ 100 పోలీసులు బాగా పని చేయాలన్నారు. సోషల్ మీడియా పై గట్టి నిగా ఉంచాలన్నారు. సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు కేసులు అప్డేట్ చేయాలన్నారు.ఈ సాక్ష్య యాప్ పై సబ్ డివిజన్ల వారీగా అందరికీ శిక్షణ ఇప్పించాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాలను పర్యటించి, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. ప్రతి ఆదివారం ఖచ్చింతగా రౌడీషీటర్లను పోలీసుస్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ చేయాలన్నారు. దర్యాప్తులు, నేరపరిశోధనలు బాగా చేసి నిందితులకు శిక్షలకు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 4 వేల సిసి కెమెరాలను ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ. మహిళల పై నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మాదకద్రవ్యాలదుష్పలితాలగురించి,వాటిఅనర్థాలపై ప్రజలకు తెలియజేయాల న్నారు. ఎక్కడైనా వాటి గురించిన సమాచారం ఉంటే స్కానర్ల ద్వారా సమాచారం తెలియజేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ గారు అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్‌ఎస్పీఅడ్మిన్‌జి.హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు , హేమలత , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టిన క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

**ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి**

**154 మందికి కౌన్సిలింగ్ ప్రక్రియ**

**12 మంది ఏఎస్సైలకు, 24 మంది హెడ్ కానిస్టేబుళ్లకు 118 మంది కానిస్టేబుళ్ళకు బదిలీలు చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**






కర్నూలు, ఏప్రిల్ 26(శ్రీచక్ర): బదిలీల ప్రక్రియలో భాగంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసుసిబ్బందికి పారదర్శకంగా బదిలీలు చేపట్టామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కె.యస్ వ్యాస్ ఆడిటోరియంలో బదిలీల ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. క్రమశిక్షణ ఎంతో ముఖ్యం, ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీసుస్టేషన్ల ఖాళీలను చూపించి ఖాళీలకు అనుగుణంగా వారు కోరుకున్న స్థానాలకు సిబ్బందిని బదిలీలు చేశారు. పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఈరోజు స్థాన చలనం చేశారు. మొత్తం 154 మందిలో 12 మంది ఏఎస్సైలకు, 24 మంది హెడ్ కానిస్టేబుళ్లకు 118 మంది కాని స్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా... ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. ఖాళీలకు అనుగుణంగా పోలీసుస్టేషన్లను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు... రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు. స్పౌస్ ( భార్య, భర్తలు ఉద్యోగస్తులు ) , అనారోగ్యం తో ఉన్న పోలీసుసిబ్బందికి మినహాయింపు ఇచ్చి కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , డిపిఓ ఎఓ విజయ కుమార్ నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి, వేణుగోపాల్ రాజు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఉగ్ర దాడిని నిరసిస్తూ కొవ్వొత్తులతో నిరసన



మంత్రాలయం , ఏప్రిల్ 26, (శ్రీచక్ర) : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గమ్ లో పర్యాటకులపై ఉగ్ర దాడిని నిరసిస్తూ మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ,ఉపసర్పంచ్ హోటల్ పరమేష్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర కూడలిలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అమాయకు లను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురువ మల్లికార్జున , జనార్దన్‌రెడ్డి ,వెంకట్ రెడ్డి, భాస్కర్ , శాంతయ్య , తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం సిఐ, ఎస్సైలకు జిల్లా ఎస్పీ ప్రశంసలు





మంత్రాలయం,,ఏప్రిల్ 26,(శ్రీచక్ర):మంత్రాలయం సిఐ రామానుజులు,వధవరంఎస్ఐ విజయకుమార్ కు శనివారం జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గ్రామాల్లో శాంతిభద్రతలు, పలు కేసులు నియంత్రణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీలు



మంత్రాలయం, ఏప్రిల్ 26(శ్రీచక్ర) :జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్రదాడి దృష్ట్యా మంత్రాలయం మండల పరిధిలోని తుంగభద్ర రైల్వే స్టేషన్ లో సీఐ రామాంజులు, మాధవరం ఎస్సై విజయ్ కుమార్ శనివారం సాయంత్రం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన దుర్మార్గమైన చర్యలను దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తుంగభద్ర రైల్వే స్టేషన్ నందు డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తో తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్ పరిధిలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాని వారు సూచించారు.

## ఛాతిలో నాలుగు కేజీల కణితికి ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు లో అరుదైన ఆపరేషన్




కర్నూలు, ఏప్రిల్ 26(శ్రీచక్ర): దాసరి బేబీ అనే ఓ 40 సంవత్సరాల మహిళ జొన్నగిరి డోన్ మండలం నివాసం.. ప్రస్తుతం చైతన్య కాలేజీలో స్వీపర్గా పనిచేస్తుంది.. ఆమె భర్త లేదు.. కష్టపడి బతుకుతున్న ఆమెకు అకస్మాత్తుగా ఓ కష్టం వచ్చింది విపరీతమైన దగ్గు.. ఊపిరి ఆడేది కాదు.. ఆమె ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలుకు గుండె ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స విభాగానికి రెఫర్ చేసారు. ఆమెను పరీక్షలు చేయగా ఆమె ఛాతిలో పెద్ద గడ్డ ఉన్నట్లు గుర్తించాం.. అది ఎంత పెద్దగా ఉంది అంటే ఎడమవైపు ఛాతినంతా ఆక్రమించి గుండెను కూడా కుడివైపుకు తోసేసింది.. రక్తనాళాలను వాయునాళాన్ని కూడా గట్టిగా ఒత్తేస్తుంది దాని వలన ఆమెకు సమస్యలు వచ్చాయి. ఈమెకు ఎక్స్రే, సిటీ స్కాను, ఎమ్మారై లాంటి పరీక్షలు చేసి జాగ్రత్తగా ఆపరేషన్ చేయాలి అని నిర్ణయించాము.. కానీ అంత పెద్ద గడ్డను ఎలా తీయగలమో ఏమైనా సమస్య వస్తుందా అని కొంచెం ముందు వెనక ఆలోచించి పేషంట్ కు ధైర్యం చెప్పి ఆపరేషన్ చేయడానికి పూనుకున్నాము. ఎందుకంటే ఇది చాలా ఖరీదైన ఆపరేషన్ మరియు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లేకి ఈమె స్తోమత సరిపోదు.. ఇది ఎన్టీఆర్ వైద్య సేవలో కూడా కొంత డబ్బుతో చేయవచ్చు..22న ఈమెకు ఈ క్లిష్టమైన ఆపరేషన్ చేసి గడ్డను పూర్తిగా తొలగించడం జరిగింది. పేషెంట్ కొంచెం రికవరీ కష్టమైనా కానీ బాగా కోలుకొని డిశ్చార్జ్ చేయడానికి రెడీ అయింది. ఎన్టీఆర్ వైద్య సేవ అనే ఈ పథకం చాలా మంది పేదలకు ఉపయోగపడుతూ ఉంటుంది.. దీనివలన ప్రభుత్వ సరోజన వైద్యశాల కర్నూల్ లో ప్రతి నెల 15 మంది దాకా పెద్ద బైపాస్ ఆపరేషన్లు చేపించుకొని సంతోషంగా ఇళ్లకు వెళుతూ ఉంటారు. ఆమెకు ఎటువంటి సమస్య లేకుండా కలకాలం బాగా జీవించాలని మనం కోరుకుందాం.. ఈ సదుపాయాలు అత్యాధునికమైన వైద్య సదుపాయాలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సిటివిఎస్ విభాగంలో కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి డా. ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.


## విద్యార్థినికి అభినందనలు



మంత్రాలయం,ఏప్రిల్ 26, (శ్రీచక్ర): మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన తలారి రఘువీరా కుమార్తె తలారి గీతాంజలి ఇటీవల విడుదలైన పది పరీక్షలలో 600 మార్కులు గాను 544 మార్కులతో మండలతృతీయ టాపర్గా నిలిచింది. ఈ సందర్భంగా శనివారం విద్యార్థిని గీతాంజలితో పాటు కుటుంబ సభ్యులు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా విద్యార్థిని గీతాంజలికి సబ్ కలెక్టర్ అభినందించారు. మంచిగా చదివి తల్లిదండ్రులకు గ్రామానికి, జిల్లా కు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థినికి సబ్ కలెక్టర్ డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూలు ఉపాధ్యాయులు ఉన్నారు.

## చిన్న సన్నకార రైతులు రాయితీ యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోండి- టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం , ఏప్రిల్ 26, (శ్రీచక్ర) : మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న చిన్న సన్నకార రైతులు ప్రభుత్వం ఇచ్చే రాయితీ యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలని మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది రైతులు ఇదివరకే రాయితీ యంత్ర పరికరాల కొరకు దరఖాస్తు చేసుకున్నారని , అవి ఈ నెల 22వ తేదీన స రాయితీ యంత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు . నియోజకవర్గంలో మరికొన్ని సబ్సిడీ వ్యవసాయ పనిముట్లకు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష , జాయింట్ కలెక్టర్ ను కోరడమైనదని వారు స్పందించి నియోజక వర్గానికి తక్షణమే సబ్సిడీ వ్యవసా య పనిముట్లు మంజూ రు చేశారని వారు తెలిపారు . అలాగే చిన్న సన్నకార రైతులు కూడా తమ గ్రామాలలో ఉన్న వ్యవసాయ అధికారులు దగ్గరకు వెళ్లి సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ద్వారా పంట సాగులో మంచి ఫలితాలు

### ప్రతి మండలంలో ఒక ఆదర్శ గ్రామాన్ని తీర్చి దిద్దాలిజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ద్వారా పంట సాగులో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని ఉద్యాన శాఖ భవనంలో వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం పై గ్రూప్ కన్వీనర్, కో – కన్వీనర్ లకు మరియు అధికారులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశం వ్యవసాయం మీద ఆధార పడి ఉన్న దేశమన్నారు. వ్యవసాయంలో అభివృద్ధి ఉంటేనే దేశం, రాష్ట్రం ముందుకు వెళుతుందన్నారు..వ్యవస్థంలో మంచి ఫలితాలు సాధించేందుకు, రైతుకు మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం వ్యవసాయంలో సాంకేతికతను ప్రవేశపెడుతోందన్నారు. ఇందులో భాగంగానే వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని అమలు చేస్తోందని తెలిపారు. వ్యవసాయ నిర్వహణను మెరుగుపరచడం, కార్మిక ఖర్చులను తగ్గించడం,పంట నాణ్యత, దిగుబడి పెంచడం, పురుగుమందుల వాడకాన్ని తగ్గించడం వంటి ఫలితాలను సాధించేందుకు డ్రోన్ల వినియోగం అమలు చేయడం జరుగుతోందని తెలిపారు. డ్రోన్ లు వినియోగించుకోవడం ద్వారా ఎలాంటి లబ్ధి పొందరు?? ఆదాయం ఏ విధంగా వచ్చింది??? గతంలో ఎకరానికి ఎన్ని లీటర్ల స్ప్రే వినియోగించేవారు?? డ్రోన్ ద్వారా ఇప్పుడు ఎకరానికి ఎన్ని లీటర్ల స్ప్రే వినియోగిస్తున్నారు?? అని రైతులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.. ఈ విధంగా వ్యవసాయంలో డ్రోన్ వినియోగించుకోవడం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది అనే వివరాలను గ్రామాల్లో ఉండే ఇతర రైతులకు కూడా చెప్పాలని కలెక్టర్ రైతులకు సూచించారు. జిల్లాలో 38 డ్రోన్ గ్రూప్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో 3 గ్రూపులకు శాంక్షన్స్ మంజూరు ఇచ్చమని, వాటికి త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్ డి ఎం ను ఆదేశించారు. ప్రతి మండలంలో ఒక ఆదర్శ గ్రామాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. వెయ్యి నుంచి 12 ఎకరాలతో ఉన్న ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని, అందులో అన్ని శాఖల కార్యక్రమాలను అమలు చేయాలన్నారు.. డ్రోన్ల వినియోగం వల్ల కలిగే ఫలితాలు ఎలా ఉంటాయి, డ్రోన్లు లేకుండా ఫలితాలు ఎలా ఉంటాయి ప్రయోగాత్మకంగా చూపించాలన్నారు.. అలాగే ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ఫలితాలు, సాధారణ సాగు వల్ల కలిగే ఫలితాలను, అర్ధ భాగం అగ్రికల్చర్ , అర్ధ భాగం హార్టికల్చర్, ఫామ్ పాండ్స్, చెక్ డ్యామ్స్, డ్రిప్ ఇరిగేషన్ ఇలా అన్ని కార్యక్రమాలను ఒక గ్రామాల్లో చూపించాలని కలెక్టర్ వ్యవసాయ, హార్టికల్చర్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. టెక్నాలజీ ని వినియోగించుకొని రైతులు ఏ విధంగా లాభపడతారు అన్న అనే విషయాన్ని వ్యవసాయ అధికారులు ఆలోచించి అమలు చేయాలని సూచించారు..గత సంవత్సరంలో 1000 ఎకరాల్లో వ్యవసాయం డ్రోన్ ఫార్మింగ్ చేశారన్నారు.. వాటి ద్వారా రైతులకు ఎలాంటి లబ్ధి చేకూరింది ఎలాంటి ఫలితాలు వచ్చాయి అన్న విషయాలు రైతులకు తెలియచేయాలన్నారు. డ్రోన్లు వినియోగం ద్వారా లాభపడిన రైతుల విజయగాధలు, కరపత్రాల ద్వారా రైతులందరికీ డ్రోన్ల వినియోగంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు..అలాగే ప్రకృతి వ్యవసాయం విజయ గాధల ను తయారుచేసి రైతుల్లో అవగాహన పెంచాలని, తద్వారా సాగు పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.. గ్రామ స్థాయిలో కూడా వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా ఉన్నందున రైతులకు మరింత సాయం చేసే అవకాశం ఉందని, అధికారులు ఆ దిశగా పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా చేస్తున్న అన్ని కార్యక్రమాల వివరాలను, సాగు విధానాలతో చిన్న బుక్లెట్ ను తయారు చేసి రైతులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రోన్ ద్వారా సాయిల్ హెల్త్ కార్డ్ జనరేట్ చేసేందుకు వీలవుతుందా అని కృషి విజ్ఞాన కేంద్ర కో ఆర్డినేటర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు... బనవాసి కేంద్రం పక్కన ఉన్న పొలాలను డ్రోన్ ద్వారా శాటిలైట్ ఇమేజ్ తీసుకొని సాయిల్ హెల్త్ కార్డ్ లు జనరేట్ చేయడం సాధ్యమా అని ప్రయత్నించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి, ఎల్డీఎం రామచంద్రరావు, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, డ్రోన్ల గ్రూప్ కన్వీనర్, కో – కన్వీనర్ లు, రైతు సేవా కేంద్రం సిబ్బంది,వ్యవసాయ శాఖ అధికారులు, రైతుకు పాల్గొన్నారు

# అవయవ దానం మానవతా కోణం తో చేసే ఒక గొప్ప పని

### అవయవ దానంతో మరో వ్యక్తికి పునర్జన్మను ఇవ్వొచ్చు
### అవయవదానానికి ముందుకు రావాలిXజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, ఏప్రిల్ 26 (శ్రీచక్ర): అవయవ దానం మానవతా కోణం తో చేసే ఒక గొప్ప పని అని, అవయవ దానంతో మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వొచ్చు అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కిమ్స్ హాస్పిటల్ లో అవయవ దానం పై నిర్వహించిన అవగాహనా సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవయవ దానం కేవలం దానం కాదు, కొన్ని జీవితాల్లో వెలుగులు నింపే ఆచరణ అని తెలిపారు..అవయవాలను దానం చేయడం ద్వారా, అవసరమైన వారికి కొత్త జీవితం దొరుకుతుందని, చనిపోయిన తర్వాత కూడా బతికి ఉండే అవకాశాన్ని కలిగిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కిమ్స్ హాస్పిటల్ లో ఇప్పటివరకు 50కి పైగా కిడ్నీ మార్పిడులు చేయడం గొప్ప విషయమని అభినందించారు..శరీరంలో ఒక భాగాన్ని తీసివ్వడం చిన్న విషయం కాదు అన్నారు.. ప్రేమతో, మానవతా కోణంతో మాత్రమే అవయవదానం సాధ్యం అని కలెక్టర్ తెలిపారు..ఇదే విధంగా జీవన్ దాన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవయవ దానాన్ని అమలు చేస్తున్నాయని, ఈ గొప్ప పనిని అందరూ ప్రోత్సహించి, ఆపదలో ఉన్నవారికి, అవసరమైన వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జీవన్ దాన్ ద్వారా లక్ష అవయవ దానాలను లక్ష్యంగా చేర్చుకోవడం జరిగిందన్నారు..అవయవదానాన్ని ప్రోత్సహించాలని, ఎన్జీవోలు తదితరులు అవయవ దాన ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అవయవదానాలు డొనేట్ చేసిన కుటుంబ సభ్యులకు మొక్కలు అందచేసి కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కిమ్స్ ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భావితరాలకు మార్గదర్శకులు కావాలి

### పదవ తరగతిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు ,ఏప్రిల్ 26 (శ్రీచక్ర): విద్యార్థులు కష్టపడి చదువుకుని, ఉన్నత స్థానాలకు చేరుకుని, భావితరాలకు మార్గదర్శకులు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకాంక్షించారు. శనివారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల 17 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సన్మానించారు. ఇందులో 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించిన విద్యార్థులు 7మంది ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సంవత్సరం పదవ తరగతిలోని విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కావాలని ప్రత్యేకంగా కృషి చేశామని, అందు కోసం తీసుకున్న చర్యల వల్ల ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలిపారు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు 2,700, హిందీ పండిట్ ఉపాధ్యాయుల ఖాళీల సంఖ్య 375 ఉన్నాయని, వీటితో పాటు వలసల సమస్య ఉండడం వల్ల ఉత్తీర్ణత శాతంలో వెనుకబడడం జరుగుతోందన్నారు..అయినప్పటికీ గత నాలుగు సంవత్సరాల తో పోల్చి చూస్తే ఈ సంవత్సరం 3% విద్యార్థులు అంటే 1,000 మంది విద్యార్థులు అధికంగా ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో 66 శాతం ఉత్తీర్ణత సాధించామని, ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు..చిన్న టేకూరు గురుకుల పాఠశాలలో 65 మంది విద్యార్థులకు గాను 61 మంది విద్యార్థులకు జేఈఈ మెయిన్స్ సెలెక్ట్ కావడం అభినందనీయం అని కలెక్టర్ పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత కావడం కెరీర్ లో మొదటి అడుగు అని, విద్యార్థులు క్రమశిక్షణతో, కష్టపడి పై చదువుల పట్ల శ్రద్ధ వహించాలని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా సంస్కారంతో ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. ఎన్ని ఆస్తులు ఉన్నా చదువు...సంస్కారమే ముఖ్యమని, ఇప్పటి నుండి మీరు ఏకాగ్రతతో చదువులు కొనసాగించాలని, పక్కదారులకు వెళ్లకూడదని, తల్లిదండ్రులు కూడా వీరిని గమనిస్తూ సూచనలు చేస్తూ వీరి భవిష్యత్తు ను తీర్చిదిద్దాలని కలెక్టర్ కోరారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులకు మంచి కెరీర్ ను ఎంచుకునేందుకు వీలుగా, పోటీ పరీకల్లో పాల్గొనడానికి "నైపుణ్య " అన్న పేరుతో హైదరాబాద్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ వారి ద్వారా 2 నెలల ఉచితంగా శిక్షణా తరగతులు ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ఈ తరగతులను మనబడి కర్నూలు యూట్యూబ్ ఛానెల్ ద్వారా కూడా వీక్షించవచ్చని తెలిపారు. కష్టపడి మార్కులు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను అందరినీ సన్మానించి గ్రూప్ ఫోటో తీసుకున్నారు. అంతకుముందు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ జిల్లాలో 7 మంది విద్యార్థులు 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించి జిల్లాను అగ్రభాగాన నిలిపారని తెలియజేశారు. గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పి కృష్ణారెడ్డి మరియు పోటీ పరీక్షల నిర్వాకుడు గణేష్ విద్యార్థులకు భవిష్యత్తులో ఏ విధంగా సమాజానికి ఉపయోగపడే విధంగా వ్యవహరించాలని, ఏ విధమైన వ్యవహారం తో ఉండాలని, ఏ విధంగా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్న విషయాలను తెలియజేసి విద్యార్థులకు మార్గదర్శనం చేశారు .ఈ కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్ పాల్, జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి ప్రసూన, అవినీతి నిరోధక శాఖ డిఎస్పి కృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్ శ్రీదేవి , వెల్దుర్తి బిసి వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపల్ సబీనా, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్ లు అధ్యాపకులు హాజరయ్యారు.

## కాశ్మీర్లో ఉగ్రవాదుల పైశాచిక దాడికి సిపిఎం ఆధ్వర్యంలో తీవ్ర నిరసన,

### క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన సిపిఎం నాయకులు

ఎమ్మిగనూరు,ఏప్రిల్, 26 (శ్రీ చక్ర):–కాశ్మీర్లో ఉగ్రవాదుల పైశాచిక దాడి మానవ సమాజం తలదించుకునేలా ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి గోవిందు, పట్టణ నాయకులు రాముడు పేర్కొన్నారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని తేరు బజార్లో కాశ్మీర్ ఉగ్రవాద చర్యలు నిరసిస్తూ క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. చనిపోయిన మృతులకు ఆత్మశాంతి కలగాలని మౌనం పాటించారు. దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దాడి పట్ల పాకిస్తాన్ ఉగ్రవాదుల్ని మట్టబెట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు యు. రమేష్, సిపిఎం కార్యకర్తలు అబ్దుల్లా, ఉస్మాన్ వలి, ఇస్మాయిల్, నాగరాజు, తిమ్మయ్య, రఫీ, వకీల్ పాల్గొన్నారు.



## ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు కి క్షమాపణ చెప్పాలి






భీమవరం ఏప్రిల్ 26( శ్రీ చక్ర) : ప్రజా ఉద్యమాల సారథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు కి క్షమాపణ చెప్పి నోటిని శుద్ధి చేసుకోమని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజుకి సిపిఎం శ్రేణులు హెచ్చరిక చేశాయి. శనివారం భీమవరంలో శ్రీనివాసరావు మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అబద్ధాలు అనుచిత వ్యాఖ్యల ద్వారా సమస్యలు పరిష్కారం కావని చిత్తశుద్ధి ఉంటే సక్రమంగా సమాధానం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి వాసుదేవరావు అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే సిపిఎం పై ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు అధికార మదంతో మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. బతికి పోయావు అని బెదిరింపులకు దిగడం ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నారో, నేర్పాలనుకుంటున్నారో పరిశీలన చేసుకోవాలని అన్నారు. కోట్లాది రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని పేదల ఇళ్ళను కూలగొట్టడం గురువింద గింజ సామెతను గుర్తు చేస్తుందని అన్నారు. ఒక ఊళ్లో గుడిసెలు పీకితే తప్ప మరో ఊర్లో మంచినీళ్లు అందించలేరా దీనినే అభివృద్ధి, ప్రజా పరిపాలన అంటారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోగలరా చేతనైతే అలాంటి పనులకు శ్రీకారం చుట్టాలి అని అన్నారు. పదవుల కోసం ఓట్ల కోసం నానా గడ్డి కరిచే మీలాంటి వాళ్లకు కమ్యూనిస్టులు గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం వైకుంఠ రావు, చల్ల బోయిన వెంకటేశ్వరరావు, డి త్రిమూర్తులు, ఎం ఆంజనేయులు, డి నాగు, పులి అప్పన్న, తదితరులు నాయకత్వం వహించారు.

## పహల్గామ మృతులకు సంతాపం తెలిపిన వాకర్ అసోసియేషన్



భీమవరం ఏప్రిల్ 26 (శ్రీ చక్ర ), భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ . ఇంజనీరింగ్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇటీవల పహల్గా లో పాకిస్తాన్ ముష్కరుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు సంతాపం తెలియజేస్తూ మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గ్రంధి కుమార వెంకటేశ్వర వరప్రసాద్, కార్యదర్శి శ్రీధర్ రాజు, ఉపాధ్యక్షులువై. ఎస్ ఎస్ ఆర్ . ఆంజనేయులు, కోశాధికారి పి.పీటర్, గొట్టుముక్కల వెంకట భీమరాజు, డి ఎస్ ఆర్ కృష్ణంరాజు ,పి.వెంకటరాజు, డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ .వినయ్ మరియు వాకర్స్ మిత్రులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని తుది ముట్టించాలి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు.**

భీమవరం ఏప్రిల్ 26 (శ్రీ చక్ర ) కాశ్మీర్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోవడం దారుణమని వెంటనే ఉగ్రవాదాన్ని తుదముట్టించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్ గామ్ లో జరిగిన మారణకాండను నిరసిస్తూ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో సిపిఐ కార్యకర్తల ప్రదర్శన నిర్వహించి ప్రాణాలు కోల్పయిన అమాయకులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదం మళ్లీ తలెత్తడానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పీకిపాడేసాం అని ప్రగల్భాలు పలికిన మోడీ ఏం సమాధానం చెపుతాడని విమర్శించారు. ఉగ్రవాద చర్యలకు జరగుకుండా కేంద్ర ప్రబుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని చెల్లబోయిన ఆరోపించారు. కాశ్మీర్ బారత్ కంట్రోల్ లో ఉంది, ఉగ్రవాదాన్ని అణచివేశాం, చలా ప్రశాతంగా ఉంది అని ప్రకటనలు చేసుకోవడం ద్వారానే ప్రజలు కాశ్మీర్‌కు పర్యటనకు వెల్తున్నారని వారికి భద్రతను ఇవ్వలేకపోవడం దారణమన్నారు. పెద్దనోట్లు రద్దుచేస్తే ఉగ్రవాదం ఉండదు అని చెప్పారు. ఇవన్నీ భారత ప్రజానీకాన్ని నమ్మించే ప్రయత్నాలే అని మరోసారి రుజువైందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాలా త్రిమూర్తులు, పి.యాకోబు, నరేష్, చౌదరి, రామానాయుడు , నందీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు




# సమస్యలు పరిష్కరించకుండానే..పరిష్కరించామంటున్న రెవెన్యూ అధికారులు.

## రెవెన్యూ అధికారిపై స్పందనలో ఫిర్యాదు.

సంఘం ఏప్రిల్ 26. శ్రీ చక్ర. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రజా సమస్య పరిష్కార వేదికలో అర్జీలు ఇచ్చిన వారికి న్యాయం చేయకపోక అర్జీని పరిష్కరించాము అంటూ అధికారులకు సమాచారం ఇస్తున్న వైననిది. వివరాల్లోకి వెళితే సంఘం మండలం జెండా దెబ్బ గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 12/3/1 లో ఎకరా 30 సెంట్లు భూమిని లేఅవుట్ ఏర్పాటు చేయడం జరిగిందని బాధితులు . షేక్ గౌస్ బాషా. షేక్ ఇలియాస్ గౌస్ మోతిన్. సుధీర్ బాబు తెలియపరిచారు. ఈ భూమికి సంబంధించి కొంతమంది ఆక్రమణ దారులు అక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు ఏర్పాటుకు ఎవరు అనుమతి ఇచ్చారు తెలపాలంటూ ప్రజా సమస్య పరిష్కార వేదికలు దరఖాస్తు చేశామని అన్నారు. అనుమతి రెవెన్యూ అధికారులు ఇచ్చారా పంచాయితీరాజ్ అధికారు ఇచ్చారా నివేదికలు తమకు ఎండా?స్మెంట్ ఇవ్వాల్సిన రెవెన్యూ అధికారులు ఏమీ చేయకుండానే పరిష్కరించామని అంటూ జిల్లా అధికారులకు నివేదిక ఇచ్చారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బాధితులంతా తమ సమస్యలు పరిష్కరించకుండా పరిష్కరించామని జిల్లా అధికారులకు నివేదిక ఎలా ఇస్తారని ప్రశ్నించేందుకు సంఘం తాసిల్దార్ కార్యాలయానికి రావడం జరిగింది. ఈ విషయమై ముందుగా ఆత్మకూరు డివిజనల్ అధికారికి సమస్య వివరించి అనంతరం సంఘం తాసిల్దార్ వద్దకు వచ్చి వారికి సమస్య ఎక్కడ పరిష్కరించారో తెలపాలని అధికారులను ప్రశ్నించారు. కేవలం అర్జీ దారులను పిలిపించి విచారణ చేస్తున్నామను అంటూ ఫోటోలు తీసి తమ






సమస్యను పరిష్కరించినట్లుగా నివేదిక ఇవ్వడం ఎంతవరకు న్యాయమని వారు అధికారులను నిలదీశారు. ఈ విషయమై రెవిన్యూ అధికారులంతా మౌనంగా ఉన్నారు తప్ప చేసిన తప్పులను ఒప్పుకోవ ఒప్పుకోలేదని బాధితులు తెలిపారు. ఆత్మకూరు డివిజనల్ అధికారి మాత్రం తాను అర్జీకి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని తాను విచారణ చేసి తప్పు ఎవరు చేసి ఉంటే వారి మీద కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్య పరిష్కరించలేని వీఆర్వో. కేవలం సమస్య పరిష్కరించేందుకు పిలిపించి చివరకు అక్కడ తీసిన ఫోటోలతో అర్జీలను పరిష్కరించామని తప్పుడు నివేదిక ఇవ్వడం ఎంతవరకు న్యాయమని బాధితులు వాపోతున్నారు ఇక్కడ పనిచేస్తున్న విఆర్ఓ తప్పని బాధితులంతా వెల్లడించారు.పట్టా ల్యాండ్ లో ఆక్రమణదారులకు పూర్తి మద్దతుగా ఇక్కడ పనిచేస్తున్న రెవెన్యూ అధికారి. వీఆర్ఏ చాలా అతిగా ప్రవర్తిస్తున్నాడని బాధితులు తెలిపారు. ఈ ఆక్రమణదారులు గుడిసెలకు సంబంధించి కీలకపాత్ర ఉన్నదని ఇతనికి సంబంధించి రెండు గుడిసెలు ఉన్నాయని బాధ్యతలు అంతా ఆగ్రహం వ్యక్తం చేశారు ఇది వాస్తవంగా తేలితే ఈ వీఆర్ఏ. విఆర్ఓ అందరి అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు జిల్లా వనపర్తి కారులకు ఫిర్యాదు చేస్తామని వారితో వెల్లడించారు. గుడిసెల్లో సంబంధం ఉన్న రెవెన్యూ స్థానిక అధికార పార్టీ నాయకులకు త్వరలోనే బుద్ధి చెబుతామని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టి కైనా తీసుకువెళ్లి వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని బాధితులంతా హెచ్చరించారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్స్ పొంది వినియోగించని లబ్ధిదారుల సమాచారాన్ని సేకరించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**

భీమవరం ఏప్రిల్ 26 (శ్రీ చక్ర)శనివారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.కుమార్ రెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారి, బిపిసిఎల్, హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉజ్వల 2.0 పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొంది నాటి నుండి రెండు సంవత్సరాలుగా రీఫిల్ తీసుకోని లబ్ధిదారుల జాబితాను గ్రామాల వారీగా సిద్ధం చేస్తాయాలన్నారు. జాబితాలో లబ్ధిదారుడి పేరు, కనెక్షన్ తేదీ, ఎల్పిజి ఐడి, చిరునామా ఓ మొబైల్ నంబర్ వంటి వివరాలతో సరిచూడాలన్నారు. ఇప్పటికే గుర్తించిన గ్యాస్ రీఫిల్ తీసుకొని





100 మంది లబ్ధిదారులు ఉన్నారా, లేరా సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. తొలుత లబ్ధిదారులకు మొదటి నోటీసు జారీ చేసిన 15 రోజులలోపు వారికి సంబంధించిన గ్యాస్ పంపిణీదారుల కంపెనీకి వెళ్ళి, వారి ఈకేవైసీ ఫార్మాలిటీలు, బయోమెట్రిక్ ను మళ్ళీ పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలపాలన్నారు. అనంతరం ఈకేవైసీ పూర్తి చేసుకోని లబ్ధిదారులు జాబితాను స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించి, ఆ తేదీ నుండి తదుపరి 7 రోజుల్లో ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి ఒక చివరి అవకాశాన్ని ఇచ్చే తుది నోటీసు జారీచేయాలన్నారు. ఈ వ్యవధిలోపు ఎటువంటి ప్రతిస్పందన రాకపోతే, వినియోగదారుల డేటాలో నకిలీ, మరణించిన లబ్ధిదారుల కనెక్షన్‌లను శాశ్వతంగా నిలిపివేయడానికి, పీఎంయువై కనెక్షన్ రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, హెచ్ పి సి ఎల్ సీనియర్ మేనేజర్ టి.సి వెంకటేశ్వర్లు, ఐఓసిఎల్ మేనేజరు ఎం.వి రామప్రసాద్, బిపిసిఎల్ సేల్స్ మేనేజర్ చాంద్ మండల్, తదితరులు పాల్గొన్నారు.

## మే 3వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం.



భీమవరం: ఏప్రిల్ 26,( శ్రీ చక్ర )ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం మే 3వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షులు చదలవాడ నాగరాణి తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా ఐ.ఆర్.సి.ఎస్ వార్షిక సర్వసభ్య సమావేశం మే 3 ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలోనిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షులు చదలవాడ నాగరాణి తెలిపారు. ....

## పన్నులు వసూళ్లు, ఇంటింటా చెత్త సేకరణలో పశ్చిమగోదావరి జిల్లా రెండు అవార్డులు

**- డిపిఓ అరుణశ్రీని అభినందించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం ఏప్రిల్ 26 (శ్రీ చక్ర )రాష్ట్రస్థాయిలో పన్నులు వసూళ్లు, ఇంటింటా చెత్త సేకరణలో పశ్చిమగోదావరి జిల్లా రెండు అవార్డులను సొంతం చేసుకోవడంతో పంచాయతీరాజ్ శాఖ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..జిల్లా పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది ద్వారా ఇంటింటా చెత్త సేకరణ, పన్నుల వసూళ్ల విభాగాల్లో రాష్ట్ర స్థాయి ఎంపికకు 26 జిల్లాలు పోటీపడగా, పశ్చిమగోదావరి జిల్లా రెండు అవార్డులను సొంతం చేసుకోవడం జరిగింది. ఏప్రిల్ 24 గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు జిల్లా మంగళగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డులను జిల్లా పంచాయతీరాజ్ శాఖ తరఫున డిపిఓ బి.అరుణ శ్రీ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని డిపిఓ బి.అరుణ శ్రీ కలుసుకుని అవార్డుల విషయాన్ని వివరించడం జరిగింది. . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండు విభాగాల్లో ద్వితీయ స్థానంలో అవార్డులను అందుకోవడం చాలా సంతోషించదగిన విషయం అని డిపిఓ ను, పంచాయతీరాజ్ శాఖ సిబ్బందిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని, ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా



తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. పన్నులు వసూళ్లులో రాష్ట్రస్థాయిలో చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో నిలవగా, రెండవ స్థానంలో పశ్చిమగోదావరి జిల్లా నిలిచింది. అలాగే ఇంటింటి చెత్త సేకరణలో మొదటి స్థానంలో గుంటూరు జిల్లా నిలవగా ద్వితీయ స్థానంలో పశ్చిమగోదావరి జిల్లా నిలిచింది. రాష్ట్రస్థాయి ఎంపికలో రెండు విభాగాలలోనూ పశ్చిమగోదావరి జిల్లా ద్వితీయ స్థానాన్ని అందిపుచ్చుకోవడం విశేషం. .......

## వాహనాలు తనఖీ ఆపై కౌన్సిలింగ్.



కాజులూరు, ఏప్రిల్ 26(శ్రీచక్ర)గొల్లపాలెం ,కరప పోలీస్ స్టేషన్ల ఎస్ఐలతో పాటు సిబ్బంది వాహనాలు తనిఖీ చేసి ఆపై వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ మేరకు శనివారంకాకినాడ జిల్లా ఎస్పి జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు రెండు గంటల పాటు పెనుగుదురు వంతెన వద్ద కరప ఎస్సై సునీత , గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ఇరు స్టేషన్ ల సిబ్బంది తో కలిపి వాహన తనికీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనదారులను ఆపి హెల్మెట్ లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలను ఆపి రికార్డులని తనికీ చేసారు . ఈసందర్భంగా వాహనాలను నడిపే వారికి హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని , అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాలని జాగ్రత్తలు, నిబంధనలు పాటించడం వంటి పలు సూచనలుతో కౌన్సిలింగ్ ఇచ్చారు.



## పద్మశ్రీ డాక్టర్ బి.వి రాజు ఫౌండేషన్, శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల 28వ వార్షికోత్సవ వేడుకలు.

భీమవరం ఏప్రిల్ 26( శ్రీ చక్ర )పద్మశ్రీ డాక్టర్ బి.వి రాజు ఫౌండేషన్, శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల 28వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పి. పి. లాల్ కృష్ణ, డైరెక్టర్ అండ్ సీఈవో, విశాఖ ఫార్మసిటీ విచ్చేశారు, కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల వార్షికోత్సవ నివేదికను సభకు నివేదించారు. శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల యుజీసీ ద్వారా అటానమస్ హోదాను విజయవంతంగా పొందిందని, కళాశాల బీఫార్మసీ ప్రోగ్రాం వరుసగా నాలుగోసారి ఎంబీఏ ద్వారా ఆమోదించబడినది అని, కళాశాల నాక్ మూడవ సైకిల్ ను విజయవంతంగా 3.08 సిజిపిఏతో మరియు “ ఏ గ్రేడ్ ” పొందినది అని తెలిపారు, కళాశాల ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ 2024 లో దేశ వ్యాప్త 92వ ర్యాంక్ తో నిలిచింది అని ఐఐసి సంస్థ ద్వారా 3.5 స్టార్ రేటింగ్ సాధించింది అని తెలిపారు.శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల కు చెందిన 15 మంది విద్యార్థులు జి పాట్ 2024 దేశవ్యాప్త కాంపిటీటివ్ ఎగ్జామ్ నందు ఉత్తీర్ణత సాధించారని అలాగే కళాశాలకు చెందిన 41 మంది విద్యార్థులు ఏపీ పీజీ సెట్ నందు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలాగే కళాశాల విద్యార్థుల యొక్క పురోభివృద్ధి కోసం ఇండస్ట్రియల్ విజిట్ ఫర్ బి.ఫార్మసీ స్టూడెంట్స్ పెయిడ్ ఇంటర్న్షిప్ ఎం ఫార్మసీ విద్యార్థుల కోసం ఫార్మా డీ స్టూడెంట్స్ కొరకు హాస్పిటల్ ట్రైనింగ్స్ ను అందజేస్తున్నదని తెలియజేశారు.కళాశాలకు చెందిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న పేరుగాంచిన ఫార్మసి?యూటికల్ కంపెనీస్ మరియు హాస్పిటల్స్ అయినటువంటి ఏఐజి హైదరాబాద్, గ్లోబల్ హాస్పిటల్, దివి 'స్ లాబ్స్, బయాలజికల్ ఈ, గ్లాక్స వంటి సంస్థల నందు ఉద్యోగాలను సాధించారు అని తెలిపారు. అదేవిధంగా కళాశాల మారుతున్న ఉన్నత విద్యా మార్గదర్శకాలు అయినటువంటి నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ కి అనుగుణంగా స్కిల్ ఓరియంటెడ్ కోర్సులను అందిస్తున్నది అని తెలిపారు. కళాశాల నారాయణ హృదయాలయ, సిటిజన్ హాస్పిటల్, ఎఐజి, కేజీహెచ్ వంటి హాస్పిటల్స్ తోటి ఏంటిజ్ వైజాగ్ బింఘంతోన్ యూనివర్సిటీ వారి తోటి కోలాబరేషన్ లను సాధించినది అని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరు అయిన ముఖ్యఅతిథి డాక్టర్ పి. పి. లాల్ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఫార్మా రంగ అభివృద్ధికి చేయూత అందిస్తున్నది అని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఫార్మాసిటీ 2400 ఎకరాల విస్తీర్ణంతోటి సుమారు 100 ఫార్మా కంపెనీలతోటి ఏర్పాటు అయినది అని 25వేల కోట్ల ఇన్వెస్ట్మెంట్ నిధులను సాధించినది అని మరియు ఫార్మాసిటీలో 35,000 మంది వివిధ విభాగాలలో పనిచేస్తున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉత్పత్తి అయ్యే పది శాతం డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్ లోనే తయారవుతున్నాయని మన భారతదేశంలో గుజరాత్ రాష్ట్రం దేశానికి కావలసిన 54 శాతం కెమికల్స్ ను ఉత్పత్తి చేస్తున్నది అని తెలిపారు

# నగరాభివృద్ధే ప్రధాన అజెండా




## వాడివేడిగా నగరపాలక సర్వసభ సమావేశం
## రూ.9.22 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్
## సమస్యల పరిష్కారం కోసం సభ్యుల పట్టు
## మూడు కూడళ్ళకు, రెండు ప్రాంతాలకు కొత్త పేర్లు

కర్నూలు, ఏప్రిల్ 26(శ్రీచక్ర): కర్నూలు నగరాభివృద్ధే ప్రధాన అజెండగా నగరపాలక సర్వసభ్య సమావేశం జరిగింది. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాలులో మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు బాబు సమావేశానికి హాజరయ్యారు. ముందుగా జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ముష్కరుల దాడిలో మృతి చెందిన 28 మందికి, ఇటీవల మృతి చెందిన 38వ వార్డు కార్పొరేటర్ గిప్సన్ ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు సభ సభ్యులంతా మౌనం పాటించారు. అనంతరం సర్వసభ్య సమావేశానికి తొలిసారి వచ్చిన ఎంపీ బస్తిపాటి నాగరాజుకి వేదికపై సత్కరించారు.అనంతరం మొత్తం 26 తీర్మానాలపై పాలకవర్గ సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. రూ.9.22 కోట్లతో రహదారులు, మురుగు కాలువలు, ఇతరత్రా అభివృద్ధి పచ్చజెండా ఊపారు. సమావేశం ప్రారంభించిన కాసేపటికి కాస్త గందరగోళం ఏర్పడడంతో, మేయర్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించే విధానంపై పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో తాగునీటి సమస్య, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్ల మరమ్మత్తులు, విద్యుత్ శాఖ కొమ్మలను నరికేసి అలాగే వదిలేయడం వంటి సమస్యలపై వాడివేడిగా చర్చ సాగింది. అలాగే కార్పొరేటర్లు వారి వార్డుల్లోని సమస్యలను లేవనెత్తారు. వాటి పరిష్కారం కోసం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను మినిట్స్ పెట్టి, వాటి పురోగతి స్థితిగతులను ఆయా సభ్యులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. నగర పరిధిలో ఎక్కడికైనా నిమిషాల వ్యవధిలో వెళ్ళవచ్చని, అధికారులు సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో వెళ్లాలని, అధికారుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ప్రతిపాదనను రూపొందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా పథకాల ద్వారా



నిధులు వచ్చేందుకు అవకాశం ఉంటే, అధికారులు తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. కల్లూరు 16 వార్డుల్లో తాగునీటి సమస్య చాలా ఉందని, మెరుగుపరిచేందుకు అధికారులు వీలైనంత మేర చర్యలు తీసుకోవాలన్నారు. గోరుకల్లు నుండి కర్నూలుకు తాగునీరును తీసుకొచ్చి ఎందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖంగా ఉన్నారని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారులు తయారు చేయాలన్నారు. వీధి దీపాలు, మరుగుదొడ్లు మరమ్మతులు వెంటనే చేపట్టాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణంలో జాప్యం చేయొద్దని సూచించారు. హంద్రీ నదిపై పార్కులు, రహదారుల నిర్మాణం చేసేటప్పుడు న్యాయపరమైన చిక్కులు లేకుండా అనుమతులు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని అధికారులకు సూచించారు. పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలని, పుష్కార్టులు లేక సంచుల్లో చేత సేకరించడం బాధాకరమన్నారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి అధికారులు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆదేశించారు. కోడుమూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిధిలోని కోడుమూరు మూడు వార్డుల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని, మామిదాలపాడులో రహదారులు, మురుగు కాలువలు నిర్మాణం చేపట్టాలన్నారు. కేసి కెనాల్‌లో మురుగునీరు ఎక్కువైందని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. బంజార కాలనీ ప్రభుత్వ స్థలంలో స్కూల్ నిర్మించాలన్నారు. ఎల్‌పేట, మాస మసీద్, స్టాంటన్‌పురం వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.×ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని1. తాగునీటికి సంబంధించి 88.234 ఎంఎల్‌డిల నీటిని క్లోరిన్ గ్యాస్ సిలిండర్లు, ఫెర్రిక్ ఆలం సరఫరా, ప్రీ క్లోరినేషన్, పోస్ట్ క్లోరినేషన్ వంటివి చేయుటకు రూ.1.30 కోట్లు కేటాయింపు.2. వీధి దీపాల నిర్వహణ కోసం 21 మంది సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుటకు రూ.57 లక్షలు కేటాయింపు. 3. 17 వ వార్డు మారెమ్మ దేవాలయం వద్ద రూ.40 లక్షలతో మురుగు కాలువ సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమోదం.4. 19 వార్డు సోమిశెట్టి నగర్ సరస్వతి నగర్, నాజర్ కాలనీ, లక్ష్మీ టౌన్‌షిప్, వెంకటాద్రి కాలనీ, మణికంఠ హోమ్స్, బృందావన్ కాలనీ, మారుతి నగర్, జ్యుడీషియల్ కాలనీ, ఎల్కూరి స్టేట్ ప్రాంతాల్లో మేజర్ డిస్పోజల్ డ్రైన్ నిర్మించుటకు రూ.1.31 కోట్లు కేటాయింపు. 5. 45వ వార్డులో మురుగు కాలువల వెడల్పునకు రూ.16 లక్షలు కేటాయింపు.6. 45వ వార్డు శ్రీనగర్ కాలనీ నందు మురుగు కాలువల నిర్మాణానికి రూ.49 లక్షలు మంజూరు.7. 25వ వార్డు సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి దేవ నగర్ రైల్వే గేటు వరకు ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉందన్న, సిసి రహదారి నిర్మించుటకు రూ.80 లక్షలు మంజూరుకు ఆమోదం. 8. 29 వ వార్డు నందు వివిధ కాలనీలో మేజర్ డిస్పోజబుల్ ట్రైన్ నిర్మించుటకు రూ.1.52 కోట్లు కేటాయింపు. 9. 35 వ వార్డు భగవాన్ నగర్ గని గుంతల ప్రాంతంలో మురుగు కాలువల నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు.10. 39 వార్డు బంజారా కాలనీ (చింత చెట్టు మసీదు వెనుక) నందు మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు.11. 40 వార్డు నందు కేశవరెడ్డి స్కూల్ వెనుక మురుగు కాలువల నిర్మాణానికి రూ.49 లక్షలు కేటాయింపు. 12. 41వ వార్డు నందు మురుగు కాలువల నిర్మాణానికి రూ. 15 లక్షలు కేటాయింపు. 13. బెకారి కట్ట, గరీబ్‌నగర్ ప్రాంతాల పేర్లు న్యూనత భావం స్ఫురిస్తున్నందువలన బేకారికట్ట ప్రాంతాన్ని జనం అబ్దుల్ సలాం ఖాన్ సాహెబ్ నగర్‌గా, కరీంనగర్ ప్రాంతాన్ని డాక్టర్ కేఎం ఇస్మాయిల్ హుస్సేన్ నగర్‌గా పేర్లు మారుస్తూ తీర్మానించారు. 14. 120 మైక్రోన్ల మందం కంటే తక్కువ గల ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు, బాటిల్స్, బెలూన్స్ స్టిక్స్, క్యాండీ స్టిక్స్ వంటి వస్తువులను నిషేధించి, పట్టుపడితే వీధి వ్యాపారులకు మొదటిసారి రూ.2500, రెండోసారి 5,000, సంస్థలు, వాణిజ్య సముదాయాలు అయితే మొదటిసారి రూ.20,000/- రెండోసారి రూ.40,000 వేల జరిమానాతో పాటు ప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం, రద్దు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.15. 15వ వార్డు బుధవారపేట నందు మోడరన్ పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించుటకు రూ.50 లక్షలు కేటాయించారు.16. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు కల్లూరు మండలం సర్వేనెంబర్ 680, ఎల్ పి నెంబర్ 531/82 నందు 1.41 సెంట్ల భూమిని వినోదబరితమైన స్థలము నుండి నివాసయోగ్యమైన స్థలముగా మార్చుటకు తదుపరి చర్యల కోసం కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి లేక పంపుటకు తీర్మానించారు. 17. శ్రీరామ టాకీస్ వద్దనున్న సర్కిల్ పేరును శ్రీ బసవ సర్కిల్‌గా నామకరణం చేయుటకు తీర్మానించారు.18. బుధవార పేట మెడికల్ కాలేజీ సమీపంలో మలుపును 120 అడుగులుగా విస్తరించినందుకు, షాపులు కోల్పోయే బాధితులకు ప్రత్యామ్నాయంగా, వెంకటరమణ కాలనీలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు నామమాత్రపు అద్దెపై ఏడు షాపులు కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు.19. 20, 21 వ వార్డుల నందు శ్రీలక్ష్మి నగర్ నందు సిసి డ్రెయిన్, కల్వర్టు నిర్మాణానికి రూ.32.00 లక్షలు కేటాయింపు. 20. ఔట్ సోర్సింగ్ వర్కర్‌గా పని చేస్తూ చనిపోయిన జి.భవాని, అలాగే అనారోగ్య కారణాలతో పనిచేయలేకున్న మైతపు లక్ష్మీదేవి, సి.విజయలక్ష్మిల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించుటకు ఆమోదించారు. 21. 46వ వార్డు నరసింహా రెడ్డి నగర్ నందు రైల్వే అండ గ్రౌండ్ బ్రిడ్జి నుండి మన్నా చర్చి వరకు రహదారి తక్కువఎక్కువలను సరి చేయడానికి రూ.25.50 లక్షలు మంజూరు. 22. ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచనల మేరకు ఆనంద్ టాకీస్ దగ్గర కిసాన్ ఘాట్ నకు పోవు రోడ్డు సర్కిల్ నకు శ్రీ కనకదాసు సర్కిల్ గా నామకరణం చేశారు. 23. కర్నూలు మారట సేవ సంఘం విజ్ఞప్తి మేరకు ఆదోని - ఉల్చాల వై.జక్షన్ కూడలికి శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ సర్కిల్‌గా నామకరణం చేశారు. 24. 8వ వార్డు పెద్దపడకన నందు కమ్యూనిటి హాల్ నిర్మాణమునకు రూ.70.00 లక్షలు కేటాయింపు. 25. లక్ష్మీపురం గ్రామా సర్వే నెం.143(ఖ), 118ం(ఖ), 118/అ(ఖ) మరియు 116/ం(ఖ) నందు మాస్టర్ ప్లానులో ప్రతిపాదించిన 100 అడుగుల వెడల్పు రోడ్డును రద్దు పరచి ప్రత్యామ్నాయంగా లక్ష్మి పురం సర్వే నెం.117ం నుండి 126 నందు 100 అడుగుల వెడల్పుగా గల రోడ్డును 200 అడుగుల ఔటర్ రింగ్ రోడ్డునకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినందుకు ఆమోదం తెలిపారు.

## చేపల వేటకు వెళ్ళి పాలిచర్ల. సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి మృతి



-కోట : కోట మండలం తిన్నెలపూడి పంచాయతీ అరుంధతి వాడలో శనివారం చేపల వేటకు వెళ్ళి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానికుల సమాచారం మేరకు అరుంధతి వాడకు చెందిన పారిచర్ల.సుబ్రమణ్యం (40) చేపల వేటకి వెళ్ళి ఊబిలో కూరుకుపోయి మృతి చెందారని తెలియజేశారు.ఆయనకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## 28 న మోడరన్లో మోడల్ పాలీసెట్-2025 పరీక్ష

రామచంద్రపురం, ఏప్రిల్ 26( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 28 న (సోమవారం)ఉదయం 9 గంటలకు మోడల్ పాలీసెట్-2025 నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు తెలిపారు. మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, నగదు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు మోడరన్ కాలేజీకి వచ్చి నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. అలాగే ఏప్రిల్ 30న జరగబోయే ప్రభుత్వ పాలీసెట్ పరీక్షకు సన్నాహక పరీక్షగా మోడరన్ మోడల్ పాలీసెట్ ఉపయోగపడుతుందని రావు ఈసంధర్భంగా పేర్కొన్నారు.



# చంద్రబాబు దిశ దశ నిర్దేశంతో రాష్ట్రాభివృద్ధి

## మాజీ రాజ్యసభ సభ్యులు టి జి వెంకటేష్

కర్నూలు, ఏప్రిల్ 26 (శ్రీచక్ర): గత ఐదేళ్ల పాలనలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు దశా నిర్దేశంతో ముందుకు వెళుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు గత వారం రోజులుగా టీజీవి కళాక్షేత్రం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వజ్రోత్సవ కార్యక్రమాలు శనివారం శ్రీ వెంకటేశ్వర మహత్యం పద్య నాటకంతో ముగిశాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రోజుకు 20 గంటలు కృషి చేస్తున్న పని రాక్షసుడు అన్నారు ఆయన పని సేవ అంకితభావంతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు తాము యువకునిగా ఉన్నప్పుడు బిజెపిలో ఉన్నామని దేశాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో పవన్ కళ్యాణ్ చంద్రబాబు బిజెపి కృషితో రాష్ట్రం మరింత ముందుకు వెళుతుందన్నారు ఎన్టీఆర్ తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు తీయించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు అంతకుముందు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దీవి రెడ్డి మాట్లాడుతూ 1982లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తాను ఒకటి అన్నారు 1988 వరకు పార్టీలో పనిచేసి ప్రస్తుతం ఆధ్యాత్మిక పారిశ్రామిక రంగంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు ఎన్టీఆర్ చంద్రబాబు కృషితో రాష్ట్ర అభివృద్ధి పరుగులు తీస్తున్నారు నిర్వాహకులు






పత్తి ఓబులయ్య స్వాగతం పలుకుతూ గత వారం రోజుల్లో నగరంలోని నూరు మంది కళాకారులకు సత్కారం చేశామన్నారు వారం రోజులపాటు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశామన్నారు అనంతరం వెంకటేశ్వర మహత్యం నాటకంలోని కళాకారులను టీజీ వెంకటేష్, బీవీ రెడ్డి కేజీ గంగాధర్ రెడ్డి సత్కరించారు వివి రమణారెడ్డి దర్శకత్వంలో నాటక ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం టీజీవి కళాక్షేత్రం ఆధ్వర్యంలో శనివారం నుండి మే 28 వరకు సంగీతం నృత్యం చిత్రలేఖనం నాటకం వంటి అంశాల్లో శిక్షణను టీజీ వెంకటేష్ ప్రారంభించారు నటరాజ చిత్రపటానికి వేసి చిన్నారులను ఆశీర్వదించారు వీరి కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని తెలిపారు ముగిసిన వారోత్సవాలు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు వజ్రోత్సవ జన్మదిన వేడుకలు వారం రోజులపాటు టీజీవి కళాక్షేత్రం ఘనంగా అష్టావధానం పద్య నాటకం సాంఘిక నాటకం నృత్య ప్రదర్శన గాత్ర సంగీతం వంటి లలిత కళలను ప్రదర్శించారు ఇందులో ఎంపీలు ఎమ్మెల్యేలు కళాకారులు నగర ప్రజలు చంద్రబాబు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను జయప్రదం చేశారు

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలి..,

## కోట మసీదుల వద్ద కరపత్రాలును అందజేస్తున్న సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు పి.శ్రీనివాసులు..,

కోట ఏప్రిల్ 26 (శ్రీ చక్ర): మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బిజెపి ప్రభుత్వం ముస్లిములపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తుందని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు పి.శ్రీనివాసులు విమర్శించారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలలోని వక్ఫ్ చట్ట సవరణ బిల్లు అమలుకు పార్లమెంట్లో ఆమోదం పొందిన దాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక జామియా మసీద్‌లో శనివారం ముస్లిములకు కరపత్రాలు పంపిణీ చేసి వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టినప్పటి నుంచి లవ్ జిహాద్, ఘర్వాపసీ,కామన్ సివిల్ కోడ్,మసీదుల విధ్వంసం,మూక హత్యలతో మతోన్మాద శక్తులు తలపడుతున్నాయని,ఇప్పుడు సరికొత్తగా వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక,సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టిందని విమర్శించారు.ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి కాదన్నారు.బిజెపి దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి,జనసేనతో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాలకు బలపర్చడంతో గురువారం పార్లమెంట్ సమావేశంలో ఈ బిల్లు ఆమోదం పొందిందని అన్నారు.టిడిపి,జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించేలా ఉన్నాయన్నారు.సిపిఎంతో సహా మరికొన్ని ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయన్నారు.ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులను శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగానే ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని గతంతో సుప్రీంకోర్టు తీర్పించినప్పటికీ,దీనికి వ్యతిరేకంగా బిజెపి ఈ చట్టం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు.భారత రాజ్యాంగంలోని 25,29,30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడిందని, మసీదులు,దర్గాలు,స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడనున్నాయని, లక్షల ఎకరాల వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టబడతాయని,ఇతర మతాల వారిని వక్ఫ్ బోర్డు సభ్యుల్లో చేర్చి వాటిని వివాదాస్పదం చేసే కుట్ర ఈ సవరణ బిల్లులో ఉందని,ఇది భారత ప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగమని, కావున లౌకిక,మైనారిటీ శక్తులన్ని సమైక్యంగా ముందడుగు వేసి దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి ప్రతిఘటించాలని కోరారు.ఈ మేరకు వక్ఫ్ సవరణ బిల్లు అమలుకు పార్లమెంట్లో ఆమోదం పొందిన దాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కోట మసీదుల్లో, పలు దుకాణాల్లో కరపత్రాలను పంపిణీ చేసి నాయకులు ప్రచారం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు ముత్యాలయ్య,ఎమ్.రమణయ్య,ముస్లిం సోదరులు పాల్గొన్నారు





# పద్మశ్రీ డాక్టర్ బి.వి రాజు ఫౌండేషన్, శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల 28వ వార్షికోత్సవ వేడుకలు.

భీమవరం ఏప్రిల్ 26( శ్రీ చక్ర )పద్మశ్రీ డాక్టర్ బి.వి రాజు ఫౌండేషన్, శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల 28వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పి. పి. లాల్ కృష్ణ, డైరెక్టర్ అండ్ సీఈవో, విశాఖ ఫార్మసిటీ విచ్చేశారు, కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల వార్షికోత్సవ నివేదికను సభకు నివేదించారు. శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల యూజీసీ ద్వారా అటానమస్ హోదాను విజయవంతంగా పొందిందని, కళాశాల బీఫార్మసీ ప్రోగ్రాం వరుసగా నాలుగోసారి ఎంబీఏ ద్వారా ఆమోదించబడినది అని, కళాశాల నాక్ మూడవ సైకిల్ ను విజయవంతంగా 3.08 సిజిపిఏతో మరియు " ఏ గ్రేడ్ " పొందినది అని తెలిపారు, కళాశాల ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ 2024 లో దేశ వ్యాప్త 92వ ర్యాంక్ తో నిలిచింది అని ఐఐసి సంస్థ ద్వారా 3.5 స్టార్ రేటింగ్ సాధించింది అని తెలిపారు.శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల కు చెందిన 15 మంది విద్యార్థులు జి పాట్ 2024 దేశవ్యాప్త కాంపిటీటివ్ ఎగ్జామ్ నందు ఉత్తీర్ణత సాధించారని అలాగే కళాశాలకు చెందిన 41 మంది విద్యార్థులు ఏపీ పీజీ సెట్ నందు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలాగే కళాశాల విద్యార్థుల యొక్క పురోభివృద్ధి కోసం ఇండస్ట్రియల్ విజిట్ ఫర్ బి.ఫార్మసీ స్టూడెంట్స్ పెయిడ్ ఇంటర్న్షిప్ ఎం ఫార్మసీ విద్యార్థుల కోసం ఫార్మా డీ స్టూడెంట్స్ కొరకు హాస్పిటల్ ట్రైనింగ్స్ ను అందజేస్తున్నదని తెలియజేశారు.కళాశాలకు చెందిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న పేరుగాంచిన ఫార్మసి?యూటికల్ కంపెనీస్ మరియు హాస్పిటల్స్ అయినటువంటి ఏఐజి హైదరాబాద్, గ్లోబల్ హాస్పిటల్, దివి 'స్ లాబ్స్, బయాలజికల్ ఈ, గ్లాక్స వంటి సంస్థల నందు ఉద్యోగాలను సాధించారు అని తెలిపారు. అదేవిధంగా కళాశాల మారుతున్న ఉన్నత విద్యా మార్గదర్శకాలు అయినటువంటి నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ కి అనుగుణంగా స్కిల్ ఓరియంటెడ్ కోర్సులను అందిస్తున్నది అని తెలిపారు. కళాశాల నారాయణ హృదయాలయ, సిటిజన్ హాస్పిటల్, ఏఐజి, కేజీహెచ్ వంటి హాస్పిటల్స్ తోటి ఏంటిజ్ వైజాగ్ బింఘంతోన్ యూనివర్సిటీ వారి తోటి కోలాబరేషన్ లను సాధించినది అని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరు అయిన ముఖ్యఅతిథి డాక్టర్ పి. పి. లాల్ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఫార్మా రంగ అభివృద్ధికి చేయూత అందిస్తున్నది అని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఫార్మాసిటీ 2400 ఎకరాల విస్తీర్ణంతోటి సుమారు 100 ఫార్మా కంపెనీలతోటి ఏర్పాటు అయినది అని 25వేల కోట్ల ఇన్వెస్ట్మెంట్ నిధులను సాధించినది అని మరియు ఫార్మాసిటీలో 35,000 మంది వివిధ విభాగాలలో పనిచేస్తున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉత్పత్తి అయ్యే పది శాతం డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్ లోనే తయారవుతున్నాయని మన భారతదేశంలో గుజరాత్ రాష్ట్రం దేశానికి కావలసిన 54 శాతం కెమికల్స్ ను ఉత్పత్తి చేస్తున్నది అని తెలిపారు ఈ సందర్భంగా వారు విద్యార్థులు నూతన వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకొని ఎంట్రప్రెన్యూర్స్ గా మారాలి అని సూచించారు. కళాశాల అందిస్తున్న సదుపాయాలు వినియోగించుకుని తమ కెరీర్ను తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి అయినటువంటి డాక్టర్ పి పి లాల్ కృష్ణ ని ప్రిన్సిపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో తదుపరి అకాడమిక్ టాపర్స్ అయినటువంటి విద్యార్థులకు, జి ఏ పి టి ర్యాంకర్ లకు మరియు గేమ్స్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉత్తమ పూర్వ విద్యార్థులకు సర్టిఫికెట్లను మరియు బహుమతులను





అందించారు.కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాలకు చెందిన అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

పేదల ఇల్లు తొలగింపులో అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పేవన్నీ అవాస్తవాలే. పేదలపై అధికారులతీరు దుర్మార్గం అన్యాయం. బాధితులందరికీ అండగా నిలుస్తాం.ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవరావు.ఏ.ఎస్.ఆర్ నగర్ లో పర్యటించిన హైకోర్టు లాయర్ల బృందం. భీమవరం ఏప్రిల్ 26( శ్రీ చక్ర) పేదల ఇల్లు తొలగింపులో అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పేవన్నీ అవాస్తవాలేనని, పేద ప్రజలపై అధికారుల తీరు దుర్మార్గమని, బాధితులందరికీ అండగా నిలుస్తామని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవరావు భరోసాని ఇచ్చారు. శనివారం పాలకోడేరు మండల కేంద్రం ఏ.ఎస్.ఆర్ నగర్ లో ఇటీవల ఇళ్ల తొలగింపు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా పేపర్ లో, మీడియాలో వచ్చిన వార్తలు ఆధారంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైకోర్టు లాయర్ల బృందం ఏఎస్ఆర్ నగర్ లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవరావు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో సుమారు 700ఇళు ్ళపైనే కూల్చడం జరిగిందని తెలిసింది. అందులో భాగంగా పాలకోడేరు వైఎస్ఆర్ నగర్ లో అక్రమంగా ఇల్లు తొలగించిన ప్రాంతాన్ని పరిశీలించాలని వచ్చామన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కాలువలకి మురికినీరు వెళుతుందని అధికారులు, ప్రభుత్వం చెబుతున్నదంతా ఆ వాస్తవం అన్నారు. ఇదే ప్రాంతానికి 20 ఏళ్ల క్రితం టిడిపి ఎమ్మెల్యే సీసీ రోడ్డు ఏర్పాటు చేశారన్నారు. ఆ రోడ్డును దాటే మురుగునీరు కాల్వలోకి రావాలని కానీ ఆ నీరు రాకుండా ప్రతి ఇంటికి సెప్టిక్ ట్యాంకు ఉన్నాదని తెలిపారు. నిజంగా మురికినీరు కలుషితమైతే ఆ నీటిని పరీక్ష కోసం ల్యాబ్ లకు పంపాలని సూచించారు. బాధితుల ఇళ్లకు వెనుక భాగాన ఉన్న భూస్వాములు ఎకరాల కొద్ది ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే అవి అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేవలం భూస్వాములకు మేలు చేయడానికే పేదలపై దుర్మార్గం చేస్తున్నారని మండిపడ్డారు. కచ్చితంగా బాధితులకు అండగా మా లాయర్స్ బృందం నిలుస్తోందని చెప్పారు. బాధితులకు చట్టప్రకారం అనేక హక్కులు ఉన్నాయని వాటిని సాధించుకునే విధంగా బాధితుల పక్షాన నిలుస్తామన్నారు. బాధితులపై దుర్మార్గం చేసిన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు. పునరావాసం కల్పించకుండా హుటాహుటిన ఇల్లును కూల్చేయడం అన్యాయం అన్నారు. ఇక్కడ నివసిస్తున్న వారందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చి, వారు ఇల్లు కట్టుకున్న తర్వాతనే ఇక్కడ ఇల్లు తొలగించొచ్చు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పేదలపై ఉద్దేశపూర్వకంగానే అధికారులు దుర్మార్గంగా, దౌర్జన్యంగా వ్యవహరించారన్నారు. బాధితులు అందరూ ఐక్యంగా పోరాడితే చట్టపరంగా వారికి అవసరమైన న్యాయ సహాయాన్ని అంతటిని మేము అందిస్తామన్నారు. పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులను వదిలిపెట్టేది లేదు: ఐదు రాష్ట్ర గౌరవాధ్యక్షులు దిగుపాటి రాజగోపాల్ పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులను వదిలిపెట్టేది లేదని ఐలు రాష్ట్ర గౌరవాధ్యక్షులు, అడ్వకేట్ దిగుపాటి రాజగోపాల్ హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో పేదలు ఇల్లు వేసుకుంటే పట్టాలు ఇవ్వాలని అనేక ప్రభుత్వాలు చెప్పాయన్నారు. ఇక్కడ నివసిస్తున్న పేదల ఇళ్ళ వెనుక ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న భూస్వాములే మీరి ఇళ్ళముందు ఉన్న కొబ్బరి చెట్లను కూడా అనుభవించడం విడ్డూరంగా ఉందన్నారు. చట్టాలను ఉల్లంఘించి పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులను వదిలిపెట్టేది లేదన్నారు. కోర్టు పరిధిలో ఉన్నంతవరకు ఇక్కడ ఇల్లును తొలగించే ప్రయత్నాలు ఆపాలన్నారు. పేదలకు ఇల్లు కట్టించి, పట్టాలు ఇచ్చి అప్పుడు ఇక్కడ ఇళ్ళను కూల్చండి మేము కూడా సమర్థిస్తామన్నారు. అంతేగాని ప్రత్యామ్నాయం చూపకుండా ఎలా కూల్చుతారని నిలదీశారు. ఇళ్లల్లో ఉన్న గర్భిణీ స్త్రీలు, బాలింతలను బయటికి గెంటి ఇల్లులు కూల్చడం అమానుషమన్నారు. బాధితులందరికీ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తరపున అండగా ఉంటామన్నారు. అనంతరం ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి మాట్లాడుతూ ఏఎస్ఆర్ నగర్ లో ప్రక్కనే ఉన్న ఆక్వా చెరువులే కాలుష్యానికి కారణమన్నారు. కొన్ని వర్గాల ప్రయోజనం కోసం పేద ప్రజల ఇల్లులు కూల్చడం అన్యాయం అన్నారు. కోర్టు పరిధిలో ఉన్న ఇళ్లను కూడా కూల్చివేయడం అన్యాయం అన్నారు. ఈ నియోజకవర్గం ఎమ్మెల్యే గతంలో అతని వ్యక్తిగత రక్షణ కోసం కోర్టుకు వెళ్ళిన ఘటనలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. పేద ప్రజలకు భారీగా నష్ట పోయారన్నారు. పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా సరే కోర్టులో దోషులు గాని నిలబడాల్సి వస్తుందన్నారు. కోర్టు తీర్పు అయ్యేంతవరకు ఇల్లు జోలికి రావద్దన్నారు. పేదలపై దాడులు చేయడం అమానుషమే. భౌతిక దాడులు చేసే హక్కు ఎవరిచ్చారు అన్నారు. వారందరికీ కోర్టు బోన్లో నుంచోపెడతామన్నారు. ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ ఎడవల్లి రమేష్ మాట్లాడుతూ పేదల ఇళ్లకు ఎదురుగా ఉన్న అధికారులు కాలుష్యం అవుతోందని చెబుతున్న పంట కాలువలో నీటిని ప్రజలు 50ఏళ్లుగా అన్నం వండుకుంటున్నారని తెలిపారు. ఇక్కడ పేదలకు లేని కాలుష్యం రాజకీయ నాయకులకు, అధికారులకు ఎక్కడ కనిపించింది అన్నారు. చట్టారీత్యా పునరావాసం కల్పించకుండా ఇల్లును ఎలా తొలగిస్తారు అన్నారు. చెమటోడ్చి కట్టుకున్న ఇళ్లను తొలగించడం వల్ల లక్షలాది రూపాయలు నష్టపోయారన్నారు. పేద ప్రజలకు రాజ్యాంగం కల్పించిన నివసించే హక్కును కాలరాయడమే అన్నారు. తక్షణం తొలగించిన చోటే ఇల్లు నిర్మించే వాళ్ళని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు లాయర్స్ సంపర శ్రీనివాసరావు, మదాలా సాయి తేజ, ఎన్. కోటబాబు, పీవీపీ లక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదమ్ముల మధ్య 100 కోట్ల దావా

విజయవాడ, ఏప్రిల్ 26 కేశినేని బ్రదర్స్ మధ్య గొడవ ముదురుతోంది. విశాఖలో ఉర్సా కంపెనీకి భూముల కేటాయింపు నేపథ్యంలో విజయవాడ మాజీ ఎంపీ అయిన కేశినేని నాని.. ప్రస్తుత ఎంపీ, సోదరుడు అయిన కేశినేని చిన్నిపై ఇటీవల ఆరోపణలు చేశారు. జవాడ బ్రదర్స్ కేశినేని నాని, కేశినేని చిన్నిల మధ్య యుద్ధం పీక్ కు చేరుకుంది. గత రెండు రోజులుగా కేశినేని నాని చేస్తున్న ఆరోపణలపై ప్రస్తుత విజయవాడ ఎంపీ కేశినాని చిన్ని స్పందించారు. వంద కోట్ల రూపాయల పరిహారం కోరుతూ లీగల్ నోటీసులు పంపారు. అయితే లీగల్ నోటీసులకు కేశినేని నాని స్పందించారు. తాను పది సంవత్సరాల పాటు పార్లమెంటు సభ్యుడిగా పనిచేశానని, జవాబుదారీతనం పారదర్శక,సమగ్రతతో పనిచేశానని చెప్పారు. తాను చేసిన ఆరోపణలకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని అన్న కేశినేని నాని తాను మౌనంగా ఉండబోనని, అక్రమాలపై ప్రశ్నలు వేస్తే సమాధానాలు చెప్పకుండాబెదిరింపులకు దిగుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కేశినేని నాని లేఖ కూడా రాశారు. ఈ నేపథ్యంలో వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు.. విదేశీ కంపెనీలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని కేశినేని చిన్ని (కేశినేని శివనాథ్) మండిపడ్డారు. పెట్టుబడులు రాకూడదనే ఉద్దేశంతో విషం చిమ్ముతున్నారంటూ విమర్శించారు. ఈ క్రమంలోనే కేశినేని నానిపై కేశినేని చిన్ని వంద కోట్లకు పరువు నష్టం దావా వేస్తూ లీగల్ నోటీసులు పంపించారు. ఈ నేపథ్యంలో కేశినేని చిన్ని పరువు నష్టం దావాపై కేశినేని నాని స్పందించారు. ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.కేశినేని చిన్ని పంపించిన లీగల్ నోటీసుపై కేశినేని నాని సోషల్ మీడియా ద్వారా కౌంటర్ ఇచ్చారు. రూ. 100 కోట్లు కాదు లక్ష కోట్లకు పరువు నష్టం దావా వేసినా ప్రజల సంపద దోచుకునే వారిపై తన పోరాటం అగదని కేశినేని నాని స్పష్టం చేశారు. విజయవాడ ప్రజలు తనకు పదేళ్లు ఎంపీగా పనిచేసే అవకాశం ఉచ్చారని.. అలాంటి ప్రజల పట్ల తాను జవాబుదారీతనం, పారదర్శకత, నిజాయతీతో ఉంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాసిన లేఖలోని ప్రతీ మాటకు తాను కట్టుబడి ఉన్నట్లు కేశినేని నాని స్పష్టం చేశారు.కేశినేని చిన్ని తనకు పంపించింది కేవలం లీగల్ నోటీసు మాత్రమే కాదని.. విమర్శలను బెదిరించడానికి , మౌనంగా ఉంచడానికి, నోరు మూయించడానికి చేస్తున్న ప్రయత్నమని ఆరోపించారు. అయినా తాను మౌనంగా ఉండే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.భూ లావాదేవీలు, పేర్ల దుర్వినియోగం, అక్రమాలపై ఆరోపణలు, ప్రశ్నలు వచ్చినప్పుడు సమాధానాలు చెప్పాలి కానీ బెదిరించడం కాదని ఎద్దేవా చేశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు తాను దేని కోసం నిలబడ్డానో తెలుసని. తాను భయంతో కాదు, వాస్తవాలతో స్పందిస్తానని పేర్కొన్నారు. సత్యం ఎప్పటికీ బెదిరింపులకు భయపడదన్న కేశినేని నాని.. తాను కూడా భయపడనని, రాజీపడబోనని స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరికి పరిహారం అందిస్తాం....ఐటీడీఏ పీవో అపూర్వ భరత్




చింతూరు,ఏప్రిల్26(శ్రీచక్ర): పోలవరం ప్రాజెక్టు వలన విలీన మండలాల్లో ముంపునకు గురవుతున్న ప్రతి ఒక్క నిర్వాసితునికి పరిహారం అందిస్తామని చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ అన్నారు.పోలవరం ముంపుకు గురి అవుతున్న కూనవరం, ఎఖీ పురం, చింతూరు మండలాలలోని కూనవరం, వడ్డిగూడెం,చొప్పలి,మల్లెతోట గ్రామాలలో శనివారం అర్ ఢ అర్ గ్రామసభలు నిర్వహించడం జరిగినది.ఈ గ్రామ సభలలో అర్హుల మరియు అనర్హుల జాబితాను ప్రజాప్రతినిధులు,అధికారులు మరియు నిర్వాసితుల సమక్షంలో చదివి వినిపించడం జరిగింది.రెండు జాబితాలలో పేరు లేని వారు గ్రామసభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి దరఖాస్తులు చేసుకోవాలని ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ తెలిపారు.గ్రామసభ జరిగిన నాటి నుండి 15 రోజుల వరకు నిర్వాసితుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది అని అన్నారు.ఈ సందర్భంగా అపూర్వ భరత్ మాట్లాడుతూ ప్రతి ఒక నిర్వాసితుడికి న్యాయం చేయడానికి కృషి చేస్తామని అన్నారు.అదే విధముగా డ్రాఫ్ట్ అర్ ఢ అర్ ప్యాకేజీ ప్రతిపాదనలు పంపడానికి నిర్వాసితుల నుండి ఫిజికల్ డాక్యుమెంట్స్ అవసరం అవుతాయి అని కాబట్టి అందరూ ఫిజికల్ డాక్యుమెంట్స్ పంచాయతీ వారికి సమర్పించాలని సూచించారు.ఈ నాలుగు గ్రామాలలో మొత్తం 2841 మంది పిడిఎఫ్ లు ఉన్నారు అని వారిలో 2521 మంది అర్హులు మరియు 320 మందిని అనర్హులుగా గుర్తించడం జరిగినది అన్నారు.అనర్హుల నుంచి తీసుకున్న దరఖాస్తులు పరిశీలించి వారిని కూడా రెండవ గ్రామసభ నాటికి అర్హులుగా గుర్తించి వారికి కూడా న్యాయం చేయటం జరుగుతుంది అని తెలిపారు.నిర్వాసితులు ఎవరు కూడా మధ్యవర్తుల మాటలు నమ్మి మోసోవద్దని సూచించారు.ఇప్పటి వరకు 28 గ్రామసభలు నిర్వహించడం జరిగింది అని మిగిలిన 4 గ్రామాల గ్రామసభలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.ఈ గ్రామసభల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, తహశీల్దార్లు, ఎంపీడీవో లు, రెవెన్యూ మరియు పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధికి కూటమి ప్రభుత్వం కృషి

### ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం




కాజులూరు, ఏప్రిల్ 26(శ్రీచక్ర)రాష్ట్రంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం తెలిపారు. శనివారం కాజులూరు మండలం గొల్లపాలెంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. మహిళలకు 90 రోజుల పాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు బ్యాచుల వారీగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు, మళ్ళీ మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని, కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైతే జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి బట్టలు కుట్టడానికి ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చేలా మంత్రి సుభాష్ చర్యలు తీసుకుంటారన్నారు. రానున్న రోజుల్లో బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా నేర్పిస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, గ్రామ సర్పంచ్ మౌనిక, కూటమి నాయకులు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. తొలుత జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## గొల్లపాలెంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలి

కాజులూరు, ఏప్రిల్ 26 (శ్రీచక్ర)కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులదాడికి నిరసనగా దేశవ్యాప్తంగా చేపడుతున్న నిరసన ర్యాలీలో బాగంగా కాజులూరు మండలం గొల్లపాలెంలో స్టేట్ బ్యాంక్ నుండి కొవ్వొత్తులతో పలువురు నిరసనర్యాలీని చేపట్టారు. ఈ మేరకు శనివారం ఓ హిందూ మేలుకో ...అంటూ కాశ్మీర్, పహల్గావ్ లో హిందువులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మానవత్వంపై జరిగిన ఆమానుష దాడినికని ఖండిస్తూ చేస్తున్న నిరసన ర్యాలీలో పలువురు నిరసన కొవ్వొత్తుల ర్యాలీలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాల్గొన్నారు. కాశ్మీర్ లో పర్యాటకులు ప్రత్యేకించి హిందువా అని చెక్ చేసి క్రూరతి క్రూరంగా హత్య చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షంచాలని మృతి చెందిన వారి ఆత్మలు భాగంతుని చేరాలని వరికుటుంబాలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కొవ్వొత్తుతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకులు శీలా మంతుల వీరభద్రరావు, గొల్లపాలెం గ్రామంతో పాటు మండల పరిధిలో గల చుట్టుపక్కల గ్రామాలు చెందిన పలువురు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొన్నారు.




# రోజూ ఒక యాపిల్ తింటే డాక్టర్ అవసరమే రాదు.. కారణాలు ఇవే!



పండ్లు మన శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. అయితే పండ్లను తినాలని భావించే వారు ఎలాంటి పండ్లు మనకు ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఏవి మనకు హాని చెయ్యవు అనేది తెలుసుకోవాలి. మన ఆరోగ్యానికి దోహదం చేసే పండ్లలో యాపిల్ అన్నిటికంటే ముఖ్యమైనది. ప్రతి రోజూ ఒక యాపిల్ పండు తింటే అనేక రోగాలకు చెక్ పెట్టవచ్చునని, ఆరోగ్యంగా జీవించవచ్చు అని చాలా మంది వైద్యులు చెబుతున్నారు. యాపిల్ లో యాంటీ ఆక్సిడెంట్స్ .. అనేక అనారోగ్యాలకు చెక్ యాపిల్ ను రోజు తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. యాపిల్స్ లో మన సహ్రీరైకి కావాల్సిన సహజ యాంటీ ఆక్సిడెంట్ లు ఉంటాయి. యాపిల్స్ తినటం కారణంగా మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. అందుకే కచ్చితంగా ప్రతీరోజూ యాపిల్ తినాలని చాలా మంది చెబుతుంటారు. అలా నిత్యం యాపిల్ తింటే డాక్టర్ వద్దకు వెళ్ళాల్సిన అవసరం లేదని చెప్తారు. యాపిల్ తో ఊబకాయానికి చెక్ యాపిల్ శరీర బరువును తగ్గించటానికి ఎంతో ఉపయోగపడతాయి. యాపిల్స్ మన శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. ఊబకాయం, తలనొప్పి, ఆస్తమా, అనీమియా, క్షయ, కీళ్లనొప్పులు, నాడీ సమస్యలు, నిద్రలేమి, జలుబు వంటి అనేక సమస్యలకు యాపిల్స్ తిన్నవారికి ఉపశమనం లభిస్తుంది. యాపిల్స్ మన కంటి చూపును మెరుగు పరచడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. యాపిల్స్ తో ఈ ఆరోగ్య ప్రయోజనాలు కూడా యాపిల్ గుండె ఆరోగ్యాన్ని కూడా సంరక్షిస్తుంది. యాపిల్స్ చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. యాపిల్స్ మన చర్మాన్ని యవ్వనంగా ఉండేలా చేస్తాయి. మన శరీరం నుండి టాక్సిన్స్ ను బయటకు పంపుతాయి. నిత్యం యాపిల్ తినడం వల్ల చాలా రకాల క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. యాపిల్స్ లో ఉండే గుణాల వలన పెద్దపేగు, రొమ్ము క్యాన్సర్లకు సంబంధించిన కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి.

# క్యాన్సర్‌ను తెలుగులో ఏమని పిలుస్తారో తెలుసా..?




క్యాన్సర్ అనే వ్యాధి గురించి అందరికి తెలిసిందే. ఇదొక ప్రమాదకరమైన వ్యాధి అని అందరూ భావిస్తుంటారు. అయితే క్యాన్సర్ అనే పదం ఆంగ్ల భాషలోనిది. తెలుగులో క్యాన్సర్‌ని ఏమని పిలుస్తారో చాలామందికి తెలియదు. క్యాన్సర్‌ను తెలుగులో ఏమాంటారో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. క్యాన్సర్‌కు తెలుగులో “కర్కట రోగం” అంటారు. ఈ పేరు వినడానికి కొంచెం కఠినంగా ఉన్నా, ఈ వ్యాధి యొక్క భయానకమైన స్వభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. కర్కటకం అంటే పీత. పీత ఒకసారి పట్టుకుంటే వదలదు, అలాగే ఈ రోగం కూడా శరీరంలోని కణాలను పట్టుకుని విపరీతంగా వృద్ధి చెందుతూ ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. విశేష యోగాలతో ఈ రాశులవారికి పండుగే!” క్యాన్సర్ అనేది కేవలం ఒక వ్యాధి కాదు, ఇది అనేక రకాల వ్యాధుల సముదాయం. శరీరంలోని ఏ భాగంలోనైనా కణాలు పెరగడం మొదలైతే అది క్యాన్సర్‌గా మారుతుంది. ఈ కణాలు ఒక గడ్డలాగా ఏర్పడవచ్చు లేదా రక్తంలో కలిసిపోయి శరీరమంతా వ్యాపించవచ్చు.

# బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు!

వేసవికాలంలో మనకు ఆరోగ్యాన్నిచ్చే ఎన్నో పానీయాలు ఉన్నాయి. మండుతున్న ఎండలకు దివ్య ఔషధంగా బార్లీ నీళ్ళు పనిచేస్తాయి. ఎండలకు శరీరంలో నీరు ఆవిరైపోయి డీహైడ్రేషన్ కు గురయ్యేవారికి బార్లీ నీరుతో ఉపశమనం కలుగుతుంది. యాంటి ఆక్సిడెంట్ లు, పోషకాలు బార్లీ నీటిలో అధికంగా ఉంటాయి. మూత్ర విసర్జన సమయంలో మంట, దుర్వాసనకు చెక్ ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతు ,మూత్రం కూడా సరిగ్గా రాక అనేకమంది అల్లాడిపోతున్నారు. అలాంటి వారికి మూత్రం సాఫీగా రావటంతో పాటు, మూత్ర విసర్జన సమయంలో వచ్చే మంటకు బార్లీ నీరు తాగితే ఉపశమనం కలుగుతుంది. మూత్ర విసర్జన సమయంలో దుర్వాసన సమస్యకు బార్లీ గింజల నీరు తాగడం వలన విముక్తి లభిస్తుంది. డయాబెటిస్, హైబీపీతో బాధపడుతున్నారా? బార్లీ నీటిలో అనేకమైన పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఫైబర్ తగిన మోతాదులో ఉంటుంది .ఫైబర్ ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది.కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని జరగడానికి ఆస్కారం లేదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి బార్లీ నీరు తాగడం వలన ప్రయోజనం ఉంటుంది. బార్లీ నీరు అధిక రక్తపోటును కంట్రోల్ చేస్తుంది. అధిక బరువుతో ఇబ్బంది పడే వారు ఈ సమయంలో బార్లీ నీరు తాగండి నూటికి ఎనబై శాతం మంది అధిక బరువుతో ఇబ్బంది పడే వారిని చూస్తున్నాము. వారు ఫుడ్ ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకున్నా కిలోలు కిలోలు బరువు పెరుగుతున్నారు తప్ప తగ్గడం లేదు. అల్లాంటి వారు ఈ బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు అయితే మీరు వ్యాయామం చేసే సమయంలో లేదా వ్యాయామం చేసిన తరువాత ఈ నీరు తాగితే మీ బాడీలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. బార్లీ నీరు తాగితే ఈ బెనిఫిట్స్ కూడా ఈ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది.ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది. ఒక వారం రోజుల పాటు ఉదయం క్రమం తప్పకుండా తాగితే గుండెల్లో మంట,గ్యాస్ వంటి సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోగలుగుతారు. ఆరోగ్య ప్రయోజనాలు ఫుల్లు! బార్లీ నీరు మలబద్ధకానికి మంచి మెడిసిన్ సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోకపోవడం, వేసవికాలంలో నాన్ వెజ్ ఫుడ్ ఎక్కువ తినడం వలన కూడా మలబద్ధక సమస్య ఏర్పడుతుంది. ఈసమస్య కారణంగా ఇబ్బంది పడేవారికి బార్లీ నీరు మంచి మెడిసిన్ లాగ పనిచేస్తుంది. కాకపోతే ఉదయానే పరగడుపున ఈ నీటిని సేవిస్తే మంచి ఫలితం దక్కుతుంది.


# రాత్రి ఇలా చేస్తే చాలు చెడు కొలెస్ట్రాల్ కరిగిపోవాల్సిందే.. గుండె ఆరోగ్యం రెట్టింపు!




వెల్లుల్లి... మన వంటింట్లో కనిపించే ఒక మామూలు దినుసు కాదు. ఘాటైన వాసనతో, రుచికి ప్రత్యేకతను జోడించే ఈ చిన్న రెబ్బల్లో అపారమైన ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. శతాబ్దాలుగా ఆయుర్వేదంలోనూ, సంప్రదాయ వైద్య పద్ధతుల్లోనూ దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. చాలా మంది వెల్లుల్లిని పగటిపూట లేదా ఉదయం పరగడుపున తీసుకోవడం గురించి వినే ఉంటారు. అయితే, రాత్రి పడుకునే ముందు ఒక వెల్లుల్లి రెబ్బను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి మీకు తెలుసా? అవును, ఈ చిన్న అలవాటు మీ మొత్తం ఆరోగ్యంపై, ముఖ్యంగా రాత్రి సమయంలో శరీరం విశ్రాంతి తీసుకునే ప్రక్రియపై ఎంతో సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. రోగ నిరోధక శక్తి బలోపేతం: రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తీసుకోవడం వల్ల మీ రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. రాత్రంతా నిద్రలో శరీరం తనను తాను పునరుద్ధరించుకునేటప్పుడు, ఈ అల్లిసిన్ బాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి సహాయపడుతుంది. తద్వారా జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ లభిస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు: గుండె సమస్యలతో బాధపడేవారికి వెల్లుల్లి ఒక వరం అని చెప్పవచ్చు. రాత్రి పూట వెల్లుల్లి తీసుకోవడం రక్తపోటు (బీపీ) ను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తనాళాలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (ఊఆఒ) స్థాయిలను పెంచడంలో కూడా తోడ్పడుతుంది. రాత్రి సమయంలో గుండెపై ఒత్తిడి తక్కువగా ఉండే సమయంలో వెల్లుల్లి ప్రభావం చూపి, గుండె ఆరోగ్యానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: రాత్రిపూట వెల్లుల్లి తినడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇది కడుపులో ఉండే హానికరమైన బాక్టీరియాను తొలగించి, పేగుల్లో మంచి బాక్టీరియా వృద్ధికి తోడ్పడుతుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి రాత్రిపూట వెల్లుల్లి తీసుకోవడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. రాత్రి భోజనం తర్వాత దీనిని తీసుకోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి కూడా ఇది పరోక్షంగా సహాయపడుతుంది. 5 5 00:00 / 01:59 ప్రశాంతమైన నిద్రకు సహాయం: చాలా మంది రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తినడం వల్ల నిద్ర మెరుగుపడుతుందని చెబుతారు. వెల్లుల్లిలోని కొన్ని సమ్మేళనాలు మనసుకు ప్రశాంతతను చేకూర్చి, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గితే సహజంగానే నిద్ర త్వరగా పడుతుంది, నిద్ర నాణ్యత కూడా మెరుగుపడుతుంది. కొందరికి వెల్లుల్లి ఘాటు వాసన ఇబ్బంది కలిగించవచ్చు అనుకుంటారు, కానీ చాలా మందికి ఇది రిలాక్సేషన్‌కు సహాయపడుతుందని అనుభవపూర్వకంగా నిరూపితమైంది. ఒబేసిటీతో పాటు ఈ సమస్యలకు చెక్!” శరీరాన్ని శుభ్రపరుస్తుంది (డిటాక్సిఫికేషన్): వెల్లుల్లి ఒక సహజమైన డిటాక్సిఫైయర్ గా పనిచేస్తుంది. రాత్రిపూట శరీరం తనను తాను శుభ్రపరుచుకునే ప్రక్రియలో ఉన్నప్పుడు, వెల్లుల్లి తినడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలు, విష సమ్మేళనాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. కాలేయం పనితీరును మెరుగుపరచడంలో కూడా ఇది తోడ్పడుతుంది. ఎలా తీసుకోవాలి? రాత్రిపూట వెల్లుల్లి తినడానికి ఉత్తమ మార్గం – ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బను చిన్న ముక్కలుగా కట్ చేసి, నీటితో పాటు నేరుగా మింగడం. నమిలితే ఘాటు ఎక్కువగా ఉండి, వాసన ఇబ్బంది కలిగించవచ్చు. మొదట్లో ఒక రెబ్బతో ప్రారంభించి, మీ శరీరం ఎలా స్పందిస్తుందో చూసి పరిమాణాన్ని పెంచుకోవచ్చు. దీన్ని పడుకోవడానికి కాసేపు ముందు, ఏదైనా తిన్న తర్వాత తీసుకోవడం మంచిది, ఎందుకంటే కొందరికి ఖాళీ కడుపుతో తీసుకుంటే ఎసిడిటీ లేదా కడుపులో మంట రావచ్చు. ఈ చిన్న అలవాటును మీ దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే వెల్లుల్లి ఆరోగ్యానికి మంచిదే అయినా, అతిగా తీసుకోకూడదు. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా మందులు వాడుతున్నవారు వెల్లుల్లిని తమ దినచర్యలో భాగంగా చేసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.

# సబ్జా గింజలతో ఫుల్ ఆరోగ్యం.. ఒబేసిటీతో పాటు ఈ సమస్యలకు చెక్!

మనకు ఆరోగ్య ప్రయోజనాలను ఇచ్చే వాటిలో సబ్జా గింజలు ఒకటి. ఇక ఈ వేసవిలో సబ్జా గింజలు చేసే మేలు అంతా ఇంతా కాదు. వేసవి తాపానికి తల్లడిల్లుతున్న ప్రతిఒక్కరికి సబ్జా గింజలతో బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయి. అధిక వేడితో ఇబ్బంది పడేవారు రోజుకు మూడు సార్లు నానబెట్టిన సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన వేడి నుండి మీ శరీరం చల్లబడి మంచి ఉపశమనం పొందుతారు. అధిక బరువును తగ్గించడానికి సబ్జా గింజలు అధిక బరువుతో సతమతం అయ్యేవారు అనేక ఆనారోగ్య సమస్యలకు లోనవుతుంటారు. వారు సబ్జా గింజల నీళ్లను తాగడం వలన మంచి ప్రయోజనం ఉంటుంది. కేలరీలు తక్కువగా కలిగిన సబ్జా గింజలలో ,ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది ఆకలిని తగ్గిస్తుంది, ఒంట్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ని తగ్గిస్తుంది. అధిక బరువు సమస్య సబ్జా గింజలను తీసుకుంటే పరిష్కారం అవుతుంది. గుండె సంబంధిత వ్యాధులను నయం చేస్తుంది గుండె సంబంధిత వ్యాధులున్న వారికి ఈ సబ్జా గింజలను నానబెట్టి తాగడం వలన గుండె జబ్బుల నుండి విముక్తి పొందుతారు. ఎందుకంటే సబ్జా గింజలలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి ఇవి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి.బీపీ తగ్గిస్తాయి. రక్త ప్రసరణకు దోహదపడతాయి. ఆర్థరైటిస్ సమస్యలు, శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. చర్మ సంబంధిత వ్యాధులకు సబ్జా గింజలు చర్మం పొడిబారకుండా మృదువుగా ఉండేందుకు సబ్జా గింజలు తోడ్పాడుతాయి , చర్మం పై నల్ల మచ్చలు ,మొటిమలు,గజ్జి , తామర వంటి చర్మ సంబంధిత వ్యాధులున్న వారికి సబ్జా గింజల నీళ్ళు తాగడం వలన త్వరితగతిన మార్పు వస్తుంది అని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. అరికాళ్ళు పగుళ్ళు ,లేదా అరికాళ్ళలో మంటలు కలిగే వారికి కూడా పగుళ్లను ,మంటలను నియంత్రించడంలో సబ్జా గింజలు పనిచేస్తాయి. సబ్జా గింజలను ఈ పద్ధతులో తగిన మోతాదులో తీసుకోండి శరీరంలో సమస్యలు ఉన్నాయి అని ఎలా బడితే అలా సబ్జా గింజలను ఉపయోగించటం మంచిది కాదు.సబ్జా గింజలను తీసుకోవాలనుకుంటే మినిమం ఒక ఎనిమిది గంటలకు ముందుగా సబ్జా గింజలను నీళ్లలో నానబెట్టి బాగా నాని ఉబ్బిన సబ్జా గింజలను ఒక గ్లాసు నీళ్లలో గాని లేదా చల్లారిన పాలల్లో గాని లేదా నిమ్మకాయ రసంతో కానీ కలిపి తాగితే మంచి ఫలితాలు ఉంటాయి.






# 143 మంది స్టార్స్ తో వాట్సాప్ గ్రూప్.. ఇప్పుడేమైంది?



తెలుగు చిత్ర పరిశ్రమలో కొందరు సినీ తారలు చాలా ఫ్రెండ్లీగా ఉంటారు. షూటింగ్‌ల బిజీ షెడ్యూల్‌లోనూ నటీనటులు ఒకరితో ఒకరు టచ్‌లో ఉండేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి ఒక ప్రయత్నమే టాలీవుడ్ సెలబ్రిటీ వాట్సాప్ గ్రూప్. ఈ గ్రూప్‌లో రామ్ చరణ్, అల్లు అర్జున్, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి లాంటి టాప్ స్టార్స్‌తో పాటు మొత్తం 143 మంది ప్రముఖులు ఉన్నారట. ఇది చాలామందికి కొత్త విషయమే. ఈ గ్రూప్ గురించి ఇప్పటివరకు పలుమార్లు సమాచారం వచ్చిందైనా, తాజాగా నాని చెప్పిన వివరణ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. సినిమా ప్రమోషన్, మ్యూచువల్ మోటివేషన్, ఫ్రెండ్‌షిప్ కోసం ఈ గ్రూప్‌ను సృష్టించామని నాని వివరణ ఇచ్చారు. ఓ ఇంటర్వ్యూలో నాని మాట్లాడుతూ, "ప్రారంభంలో ఈ గ్రూప్ చాలా యాక్టివ్‌గా ఉండేది. ప్రతిరోజూ పలు విషయాలపై చర్చలు జరిగేవి. సినిమాల టీజర్లు, ట్రైలర్లు పోస్టు చేసి అందరూ తమ అభిప్రాయాలను పంచుకునే వారమం. కానీ ప్రస్తుతం అంత రేంజ్‌లో యాక్టివిటీ లేదు. సారంగపాణి జాతకం ఎందుకంటే చాలా మంది స్టార్స్ ఫోన్ నంబర్లు మార్చేసారు, ఎవరికీ సమయం ఉండదు. అందరూ బిజీగా ఉంటున్నారు," అని వివరించాడు. ఈ గ్రూప్‌ను ఏదో మార్చేందుకు కాకుండా, ఒకరిని ఒకరు ప్రోత్సహించుకునే వేదికగా సృష్టించామని నాని చక్కగా వివరించాడు. "మేమంతా ఒకే పరిశ్రమలో ఉన్నా, ఒకే సమయంలో ఆలోచించలేము. అందుకే ఈ గ్రూప్ ఉపయోగపడేది. కానీ ఇప్పుడు ఎవరు ఏమైనా షేర్ చేస్తే.. వెంటనే రెస్పాన్స్ రావడం లేదు. కారణం గ్రూప్ మ్యూట్‌లోనే ఉంటుంది!" అని సరదాగా చెప్పుకొచ్చాడు. గ్రూప్ యాక్టివిటీ తగ్గడానికి మరో కారణం స్పామ్ మెసేజ్‌లే అని నాని తెలిపారు. "చాలా మంది కంటెంట్ కాకుండా జోక్స్, ఫార్వర్డ్స్ పెట్టడం మొదలుపెట్టారు. కొన్ని విషయాలు బోరింగ్ అవ్వడం వల్ల మెల్లగా ఆసక్తి తగ్గిపోయింది. ఫోన్ ఓపెన్ చేస్తే 70?100 అన్‌రీడ్ మెసేజ్‌లు కనిపిస్తాయి. వాటిని స్క్రోల్ చేయడం కష్టమే. అందుకే చాలామంది ఈ గ్రూప్‌కి అంతగా స్పందించకపోతున్నారు" అంటూ నిజాయితీగా వివరించాడు. ఇక మరోవైపు నాని నటించిన హిట్ 3 సినిమా మే 1న గ్రాండ్ గా విడుదల కాబోతోంది. సినిమాకు సంబంధించిన ప్రమోషన్ లో నాని ఈ విధంగా పలు ఆసక్తికరమైన విషయాలను షేర్ చేసుకుంటున్నారు. ఇక సినిమాపై ఇప్పటికే పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యింది. నాని కెరీర్ లోనే అత్యంత హై వోల్టేజ్ యాక్షన్ సినిమాగా ఇది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి సినిమా ఏ స్థాయిలో సక్సెస్ అవుతుందో చూడాలి.



# రష్మికని మందలించేలా లేరా..?



నేషనల్ క్రష్ రష్మిక పాన్ ఇండియా లెవెల్ లో ఫుల్ ఫాం లో ఉంది. ఆమె సినిమాలో ఉంది అంటే చాలు సినిమా సూపర్ హిట్ అనే టాక్ ఉంది. అందుకు తగినట్టుగానే వరుస హిట్లు కనిపిస్తున్నాయి. అందుకే రష్మిక కోసం దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నారు. మొన్నటిదాకా సౌత్ ప్రొడ్యూసర్స్ కి అందుబాటులో ఉన్న రష్మిక పాన్ ఇండియా లెవెల్ లో పెరిగిన తన క్రేజ్ తో రెమ్యునరేషన్ పెంచేసిందని టాక్. దాని వల్ల సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాలకు దూరమైందని తెలుస్తుంది. అందులో నేషనల్ లెవెల్ లో రష్మిక అందుకుంటున్న హిట్లు వందల కోట్ల కలెక్షన్స్ ఇవన్నీ ఆమె రేంజ్ మరింత పెంచాయి. ఈ క్రమంలో రష్మిక ఇప్పుడు తీసుకుంటున్న రెమ్యునరేషన్ కన్నా ఎక్కువ డిమాండ్ చేస్తుందని టాక్. మొన్నటివరకు సినిమా 6 నుంచి 8 కోట్ల దాకా భారీ రెమ్యునరేషన్ తీసుకుందట రష్మిక. ఐతే ఇప్పుడు తన దగ్గరకు వస్తున్న మేకర్స్ కి 10 కోట్లు ఇస్తేనే అన్నట్టుగా చెబుతుందట. రష్మిక మందన్న డిమాండ్ కి నిర్మాతలు షాక్ అవ్వకపోగా ఆమె కోరినంత ఇచ్చి మరీ ఆమెను తీసుకోవాలని చూస్తున్నారట. హిట్ ఫాం లో ఉన్న రష్మిక కచ్చితంగా సినిమాకు ప్లస్ అవుతుందే తప్ప ఆమె రెమ్యునరేషన్ పెద్ద లెక్కేమి కాదనే వారు ఉన్నారు. రష్మిక వాణిజ్య ప్రకటనలతో కూడా అదరగొట్టేస్తుంది. ఎలాగు సక్సెస్ ఫాం లో ఉన్నాం కాబట్టి ఆ క్రేజ్ ని కొనసాగించేలా యాడ్స్ లో కూడా నటించేస్తుంది అమ్మడు. ఇలా తన ప్రతి స్టెప్ తో కెరీర్ కి ప్లస్ అయ్యేలా చేసుకుంటూ అదరగొట్టేస్తుంది రష్మిక. ప్రస్తుతం రష్మిక ధనుష్ కుబేరతో పాటు ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమా చేస్తుంది. ఈ రెండు సినిమాల తర్వాత మళ్లీ బాలీవుడ్ లో రెండు భారీ ప్రాజెక్ట్ లు ఉన్నట్టు తెలుస్తుంది. ఎంచుకునే పాత్రల్లో రష్మిక తన బెస్ట్ ఇస్తూ ఆడియన్స్ ని అలరిస్తుంది. అదీగాక అమ్మడికి కాస్త లక్ కూడా కలిసి వస్తుంది. అందుకే హిందీ లో తను చేసిన సినిమాలు సూపర్ హిట్ అవ్వడమే కాకుండా తెలుగు నుంచి పాన్ ఇండియా రిలీజైన పుష్ప 1, 2 సినిమాలు కూడా బ్లాక్ బస్టర్ అయ్యి అమ్మడికి సూపర్ క్రేజ్ ఏర్పడేలా చేశాయి. ఐతే ఈ హిట్ మేనియాను కొనసాగించేలా రష్మిక ప్రయత్నాలు చేస్తుంది.


# 'కల్కి 2' మొదలైతే రెండున్నరేళ్లు సెట్స్ లోనే!




'కల్కి 2' ఎప్పుడు పట్టాలెక్కుతుంది అన్న దానిపై సరైన క్లారిటీ లేదు. అందుకు కారణం ప్రభాస్ బిజీ షెడ్యూల్ ఒకటైతే? 'కల్కి 2' భారీ స్పాన్ ఉన్న కథ కావడంతో? చిత్రీకరణకు ఎక్కువ సమయంపడుతుం దన్నది మరో కారణం. మరి ఈ సినిమాకు మోక్షం ఎప్పుడు అంటే? ప్రభాస్-నాగ్ అశ్విన్ బలంగా సంక ల్పించినప్పుడే సాధ్యమవుతుంది. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అయినా? రెండు...మూడు సినిమాలకు సమానంగా ఉంటుందని నాగీ ధీమా వ్యక్తం చేసాడు. భయం వెంటాడుతుందంటున్న అనుపమ అంటే ఒకేసారి రెండు..మూడు సినిమాలు కలిపి సాధిస్తే వచ్చే విజయం కల్కి 2 ఒక్క హిట్ తోనే సాధ్యమన్నది నాగీ ఉద్దేశం. తాజాగా నిర్మాణ వర్గాల నుంచి వినిపిస్తోన్న సమాచారం ఏంటంటే? కల్కి 2 షూటింగ్ రెండున్నరేళ్ల పాటు ఉంటుందంటున్నారు. సెట్స్ కి వెళ్లిన తర్వాత నిర్విరామంగా చిత్రీకరణ చేస్తే అంత సమయం పడుతుందంటున్నారు. మధ్యలో బ్రేక్ లు ఇస్తూ షూట్ చేస్తే అంతకు మించిన సమయం పడుతుందని చెబుతున్నారు. అలాగే ప్రభాస్ కూడా 'కల్కి 2' మొదలైతే గనుక మరో సినిమా షూటింగ్ చేసే సమయం కూడా ఉండదం టున్నారు. పూర్తిగా ఈ సినిమాకు బాండ్ అయిన పనిచేస్తే తప్ప రెండున్నరేళ్లలో పూర్తి చేయడం కష్టమం టున్నారు. రెండు న్నరేళ్లు గాక సీజీ వర్క్ కోసం అదనంగా ఎనిమిది నెలలు సమయం పడుతుందం టున్నారు. అందుకే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించడంలో జాప్యం

# ఇంతకీ నానికి వెన్నెల దొరికిందా..?


న్యాచురల్ స్టార్ నాని మరో వారం రోజుల్లో హిట్ 3 తో రాబోతున్నాడు. ఈ సినిమా విషయంలో నాని చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. టాలీవుడ్ లో మినిమం గ్యారెంటీ హీరోగా క్రేజ్ తెచ్చుకున్న నాని సినిమా వెంట సినిమా చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నాడు.హిట్ 3 ఇలా రిలీజ్ అవ్వడమే ఆలస్యం నెక్స్ట్ ప్యారడైజ్ మీద తన ఫోకస్ చేయాలని ఫిక్స్ అయ్యాడు. ఈ క్రమంలో నాని ఆ సినిమా కోసం ప్రిపేర్ అవుతున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం హిట్ 3 ప్రమోషన్స్ లో బిజీ బిజీగా ఉన్న నాని ఆఫ్టర్ రిలీజ్ ఏమాత్రం గ్యాప్ లేకుండా ప్యారడైజ్ ని సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ప్యారడైజ్ సినిమాను దసరా నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఐతే ఈ సినిమాలో హీరోయిన్ ఎవరన్నది ఇంకా క్లారిటీ రాలేదు. శ్రీకాంత్ ఓదెల, నాని చేసిన దసరా సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించింది. ఆమెనే ఈ సినిమాలో కూడా రిపీట్ చేస్తారా అంటే చెప్పడం కష్టమే. కీర్తి సురేష్ ఆల్రెడీ తమిళ్, హిందీ సినిమాలతో బిజీగా ఉంది. మరోపక్క నితిన్ ఎల్లమ్మ సినిమాలో కూడా అమ్మడు హీరోయిన్ గా నటిస్తుందని టాక్. సో ప్యారడైజ్ లో కీర్తి మాక్సిమం ఉండే ఛాన్స్ కనిపించట్లేదు. అసలు నాని ప్యారడైజ్ లో హీరోయిన్ రోల్ ఎలా ఉంటుంది. ఒకవేళ పవర్ ఫుల్ రోల్ అయితే నాని ఎవరిని తీసుకోవాలని అనుకుంటున్నాడు అన్నది తెలియాల్సి ఉంది. దసరా సినిమాలో హీరోయిన్ వెన్నెలగా కీర్తి సురేష్ నటించింది. మరి అదే డైరెక్టర్ చేస్తున్న ప్యారడైజ్ లో నానికి వెన్నెల దొరికిందా లేదా అని ఆడియన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హిట్ 3 ప్రమోషన్స్ లో ప్యారడైజ్ గురించి పెద్దగా లీక్స్ ఇవ్వని నాని సినిమా మాత్రం అంచనాలకు మించి అంటున్నాడు. మరి దసరాతో తన మాస్ స్టామినా ప్రూవ్ చేసుకున్న నాని నెక్స్ట్ ప్యారడైజ్ తో ఎలాంటి హంగామా చేస్తాడన్నది చూడాలి. నానికి ప్యారడైజ్ మరో బ్లాక్ బస్టర్ బొమ్మగా ఫిక్స్ అవుతున్నారు ఫ్యాన్స్. ఐతే సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉంటాయని నాని ఊరిస్తున్నాడు. ప్యారడైజ్ ఫస్ట్ స్టేట్మెంట్ టీజర్ తోనే నాని ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే.






# శ్రీవల్లి లేని పుష్పని జనాలు చూస్తారా..?

సుకుమార్ అల్లు అర్జున్ కాంబినేషన్ లో వచ్చిన పుష్ప రెండు భాగాలు రికార్డులు సృష్టించాయి. పుష్ప 1 ఒక రేంజ్ లో సక్సెస్ కాగా పుష్ప 2 పాన్ ఇండియా రికార్డులు కొల్లగొట్టింది. అల్లు అర్జున్ పూనకాలు తెప్పించే పర్ఫార్మెన్స్ పార్ట్ 1 కే నేషనల్ అవార్డ్ వచ్చేలా చేయగా పుష్ప 2 సినిమాతో కూడా మరోసారి అవార్డ్ గ్యారెంటీ అనిపించేశాడు. ఇక పుష్ప రెండు భాగాల్లో రష్మిక కూడా అదరగొట్టేసింది. శ్రీవల్లి పాత్రలో అమ్మడి యాక్టింగ్ సూపర్ అనిపించేసింది. ముఖ్యంగా పుష్ప 2 లో ఒక లెంగ్త్ డైలాగ్ లో అదరగొట్టేసింది రష్మిక. అంతేనా సాంగ్స్ లో అల్లు అర్జున్ కి ధీటుగా డ్యాన్స్ తో ఇంప్రెస్ చేసింది రష్మిక. ఐతే పుష్ప 2 చివర్లో పాత్రలన్నిటినీ ముగించేశాడు సుకుమార్. ఫ్యామిలీని మొత్తం బ్లాస్టింగ్ లో లేపేశారు. కేవలం పుష్ప రాజ్ ఒక్కడే మిగులుతాడు. మిగతా కథ అంతా అంటే పార్ట్ 3 అంతా కూడా అల్లు అర్జున్ ఒక్కడే నడిపిస్తాడు. పుష్ప పార్ట్ 3 ర్యాంపేజ్ లో శ్రీవల్లి కూడా ఉండటం కష్టమని చెప్పొచ్చు. సో హీరోయిన్ పాత్ర మూడో భాగం లో ఉండే ఛాన్స్ లేదు. ఒకవేళ పుష్ప 3 లో కొత్త హీరోయిన్ ని ఎవరినైనా తీసుకుంటాడా అన్నది తెలియాల్సి ఉంది. పుష్ప 3 విషయంలో సుకుమార్ ఆలోచన ఏంటి అతను ఏం చేయాలని అనుకుంటున్నాడు అన్నది తెలియాల్సి ఉంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**